జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 1 జనవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528



## రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు


- ఏపీ సీఎం చంద్రబాబును నిలదీసిన గుడివాడ అమర్నాథ్
- రెండు ఎకరాల చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారు?
- సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని అమర్ నాథ్ విమర్శ
- తమ పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని వ్యాఖ్య
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్

**విజయవాడ**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నిరుద్యోగ యువతను మోసం చేశారని దుయ్యబట్టారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులకు ఇస్తామన్న రూ. 20 వేల పెట్టుబడి సాయం ఏమయిందని అమర్ నాథ్ ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పటి నుంచి అమలు చేస్తారని అడిగారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల - మిగతా3లో


# నాకు హైకమాండ్ ఎవరూ లేరు

- పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే మా లక్ష్యం
- దేశంలోనే 64 లక్షలమందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే
- గత విధ్వంస పాలనతో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైంది
- పింఛను పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
- పల్నాడు జిల్లా యల్లమంద గ్రామంలో పింఛన్ల పంపిణీ
- ఇంటింటికీ తిరిగి పింఛన్లు ఇచ్చిన సీఎం చంద్రబాబు
- గ్రామంలో ఏర్పాటు చేసిన సభకు హాజరు



**యల్లమంద**

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, పేదరికం లేని సమాజమే తన లక్ష్యమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల ముఖాల్లో చిరునవ్వు మాయమైందని, ఇంటి నుంచి బయటకు స్వేచ్ఛగా వచ్చే పరిస్థితులు కూడా లేవని అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే చెట్లు కొట్టేసి, పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని, తాను అలాంటి సీఎం కాదని, సాదాసీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే తన బాధ్యత అని అన్నారు. తనకు హైకమాండ్ అంటూ ఏం లేదని, 5 కోట్ల ప్రజలే తనకు హైకమాండ్ అని ముఖ్యమంత్రి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట నియోజకవర్గం యలమందలలో పించన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారులు తలారి శారమ్మ, ఏడుకొండలు ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి - మిగతా3లో




## సమష్టి విజయాల వత్సరం..



- 2025లోనూ వికసిత్ భారత్ దిశగా అడుగులు
- ప్రగతి, ఐక్యత, వికసిత్ భారత్ దిశగా వేసిన అడుగులను ఈ ఏడాది గుర్తుచేస్తుంది
- భారతదేశం అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిన సంవత్సరం 2024
- భారతదేశ విధానాలు, కార్యక్రమాలతో దేశంలో నిలకడైన మార్పులు వచ్చాయని, ముఖ్యంగా గ్రామీణ-పట్టణ అసమతౌల్యత తొలగింది

# వెల్కమ్ 2025


కళ్లు మిరుమిట్లు గొలిపేలా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ఆస్ట్రేలియా పాతకు వీడ్కోలు పలుకుతూ, కొత్తకు స్వాగతం చెబుతూ...



## ఏపీలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు


**అమరావతి**

ఏపీలో సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూటమి ప్రభుత్వం పదోన్నతులు కల్పిచింది. ఐదుగురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతులు కల్పించింది. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ సీఎస్‌గా సురేష్ కుమార్‌ను నియమించింది. ప్రస్తుతం కేంద్రంలో సాల్మన్ ఆరోక్య రాజ్ డిప్యుటేషన్‌పై ఉన్నారు. కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, శ్రీధర్‌కు.. కార్యదర్శి హెూదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎంఓలో సహాయ కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా ఉన్నారు. కొత్తగా అక్కడే సీఎం కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాకు పదోన్నతి కల్పించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓగా వీరపాండ్యన్‌ను నియమించింది. కడప జిల్లా కలెక్టర్‌గా శ్రీధర్ కొనసాగనున్నారు. ఇద్దరు ఐపీఎస్‌లు విక్రాంత్ పాటిల్, సిద్ధార్థ్ కౌశల్‌కు ఏపీ ప్రభుత్వం పదోన్నతులు కల్పిచింది.



## అంతా అమరావతికేనా

రాజధాని నిర్మాణం కోసం అప్పులు చేసి మరీ జనవరి నెల నుంచి పనులు ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. సీఆర్డీఏ కు ఇప్పటికే ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయల పనులకు సంబంధించి అనుమతిమంజూరు చేశారు.



**విజయవాడ**

అమరావతి నిర్మాణానికి మాత్రం అరవై కోట్ల నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం చేస్తున్నారు. రాజధాని నిర్మాణం కోసం అప్పులు చేసి మరీ జనవరి నెల నుంచి పనులు ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు. సీఆర్డీఏ కు ఇప్పటికే ఇరవైనాలుగు వేల కోట్ల రూపాయల పనులకు సంబంధించి అనుమతిమంజూరు చేశారు. ఈవిషయాన్ని మున్సిపల్ మంత్రి నారాయణ తెలిపారు. మంత్రివర్గం కూడా ఆమోదం తెలిపింది. జనవరి నెల నుంచి పనులు ప్రారంభం కావాలని చంద్రబాబు అధికారులను ఇప్పటికే ఆదేశించారు.అయితే అమరావతిపై పెట్టిన శ్రద్ధ, ఖర్చుచేస్తున్న నిధులను సంక్షేమం కోసం మాత్రం పెట్టడంలో - మిగతా3లో



## అంతరిక్షంలో వ్యోమగాములకు 16 సార్లు న్యూఇయర్

- వాళ్లు మాత్రమే 2025కి 16 సార్లు స్వాగతం పలుకుతారని తెలుసా!?
- గంటకు 28 వేల కిలోమీటర్లు తిరుగుతున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్
- 90 నిమిషాల్లో భూమి చుట్టివేత
- 24 గంటల్లో 16 సార్లు తిరుగుతున్న ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్
- వ్యోమగాములకు కొత్త ఏడాదికి 16 సార్లు స్వాగతంపలికే అవకాశం

## వైసీపీ నేతలు అలా చేస్తే

# తాట తీస్తాం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాస్ వార్నింగ్
- గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై దాడిహేయమైన చర్య
- గత ఐదేళ్లలో వైసీపీ నేతలు అధికారం అడ్డం పెట్టుకొని యథేచ్ఛగా దాడులు చేశారు
- జగన్ అహంకారం వైసీపీ నేతలకు అలవాటు అయింది
- రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం



**కడప**

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక వైసీపీ నేతలు దాడులు చేస్తామంటే సహించమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. వైసీపీ నేతల దాడిలో గాయపడిన ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై దాడిహేయమైన చర్య అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు అధికారం అడ్డం పెట్టుకొని యతేచ్ఛగా దాడులు చేశారని ధ్వజమెత్తారు. జగన్ అహంకారం వైసీపీ నేతలకు అలవాటు అయిందని మండిపడ్డారు. ఇప్పుడు కూడా ఆఫీసుల్లోకి చొరబడి దాడి చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ - మిగతా3లో

# సమష్టి విజయాల వత్సరం..



**న్యూఢిల్లీ:** నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. సమష్టిగా కృషిచేసి 2024లో అనేక విజయాలు అందుకున్నామని, 2025లో మరింత కష్టపడి 'వికసిత్ భారత్' కలలను సాకారం చేసుకుందామని పేర్కొన్నారు. ప్రగతి, ఐక్యత, వికసిత్ భారత్ దిశగా వేసిన అడుగులను ఈ ఏడాది గుర్తుచేస్తుందన్నారు. దేశం ఈ ఏడాది కాలంలో సాధించిన విజయాలను వివరిస్తూ ఒక వీడియోను షేర్ చేశారు.

**పురోగతి, ఐక్యతా సంవత్సరం**

భారతదేశం అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిన సంవత్సరం 2024 అని ప్రధాని తెలిపారు. గ్రామీణ విద్యుద్దీకరణ, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్, డిజిటల్ కెనెక్టివిటీ, లింగ సమానత్వం వంటి అంశాల్లో ఈ ఏడాది అసాధారణ ప్రగతిని సాధించామని అన్నారు. భారతదేశ విధానాలు, కార్యక్రమాలతో దేశంలో నిలకడైన మార్పులు వచ్చాయని, ముఖ్యంగా గ్రామీణ-పట్టణ అసమతౌల్యత తొలగిందని అన్నారు. గ్రామీణ భారతంలోని ప్రజల స్థితిగతులను మెరుగుపరచడంపై ఈ ఏడాది ప్రధానంగా దృష్టిసారించామని అన్నారు. పీఎం జన్‌ధన్ యోజనతో సహా అనేక పథకాలు సానుకూల ఫలితాలనిచ్చాయని, 54 కోట్ల ఫస్ట్ టైమ్ బ్యాంక్ హోల్డర్లు ఫార్మల్ బ్యాంకింగ్ సిస్టంలోకి వచ్చారని చెప్పారు. పీఎం ఆవాస్ యోజనతో గ్రామీణ హౌసింగ్ ముఖచిత్రమే మారిపోయిందని, 3.2 కోట్లకుపైగా గృహాలు మంజూరుచేయగా, 2.7 కోట్ల గృహాలు పూర్తయ్యాయని వివరించారు. లబ్ధిదారులలో 74 శాతం మహిళలే ఉన్నారని చెప్పారు. గ్రామీణ విద్యుద్దీకరణతో గ్రామాల్లో పదేపదే పవర్ కట్స్‌కు తెరపడిందన్నారు.

దేశంలోని ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసిందని మోదీ అన్నారు. 6 లక్షల గ్రామాలకు 4జి కనెక్టివిటీ వచ్చిందన్నారు. 'ఇండియా గ్రోత్ స్టోరీ'లో గ్రామీణ భారతం ఇప్పుడు చురుకైన భాగస్వామ్యం కలిగి ఉందని చెప్పారు. విధాన నిర్ణయాలు, పాలనలో మహిళల పార్టిషిపేషన్ కూడా పెరిగిందని, శాసనసభలు, పంచాయతీల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని, ఓటింగ్‌లో పాల్గొంటున్న మహిళల శాతం కూడా పెరిగిందన్నారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌పేస్ (యూపీఐ) ఈ ఏడాది గణనీయంగా పెరిగినట్టు చెప్పారు. 2017లో 400 మిలియన్ లావాదేవీలు జరగ్గా, 2024లో 170 బిలియన్ ట్రాన్సాక్షన్లు జరిగాయన్నారు. ఈ ఏడాది ఒక్క అక్టోబర్ మాసంలోనే రికార్డు స్థాయిలో 500 మిలియన్ ట్రాన్సాక్షన్లు జరిగినట్టు తెలిపారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం విషయంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఎంతో ప్రగతి సాధించామని, 2021లో ఒకే రోజు 25 మిలియన్ కోవిడ్-19 వ్యాక్సిన్లు వేశామని చెప్పారు. వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్‌లో కూడా గ్లోబల్ లీడర్‌గా భారత్ నిలిచిందని చెప్పారు. ఆపన్న దేశాలకు 300 మిలియన్ వాక్సిన్లు ఎగుమతి చేశామని తెలిపారు. మౌలిక వసతులకల్పన ఊపందుకుందని, 66 ఏళ్లలో 91,000 కిలోమీటర్ల మేర హైవేలు నిర్మిస్తే, తమ ప్రభుత్వం గత పదేళ్లలో మరో 54,000 కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను విస్తరించిందని మోదీ తెలిపారు. ఆర్థిక వృద్ధి, కనెక్టివిటీ, వాణిజ్యం, ఉద్యోగ అవకాశాలు దేశవ్యాప్తంగా పెరగడానికి ఈ చర్యలు దోహదపడ్డాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో 1.5 లక్షలకు పైగా స్టార్టప్‌లు రిజిస్టర్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలతో మార్కెట్ నుంచి సానుకూల స్పందన రావడంతో పాటు రిటైల్ ఇన్వెస్టర్ల బేస్ పెరిగిదంన్నారు. మ్యూచ్యువల్ ఫండ్స్ ద్వారా ఫైనాన్షియల్ మార్కెట్‌లో ప్రజల పార్టిసిపేషన్ పెరగడం కూడా ఇండియాస్ గ్రోత్ స్టోరీని, దీర్ఘ కాలిక అవకాశాలను ప్రతిబింబిస్తోందని అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా 2025లోనూ మరింత ముందుకు అడుగులు వేయడం ద్వారా 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం కలను సాకారం చేద్దామని ప్రధాని అభిలషించారు.

# వెల్కమ్ 2025..



పాతకు వీడ్కోలు పలుకుతూ, కొత్తకు స్వాగతం చెబుతూ... ప్రపంచవ్యాప్తంగా 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతున్నారు. మొదటగా పసిఫిక్ ద్వీపదేశాలు నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. తాజాగా, ఆస్ట్రేలియా తూర్పు తీరంలోని సిడ్నీ నగరం కూడా 2025 సంవత్సరానికి వెల్కమ్ చెప్పింది.

కళ్లు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా విన్యాసాలు, ఆకట్టుకునే లేజర్ లైటింగ్ తో ప్రఖ్యాత సిడ్నీ హార్బర్, ఓపెరా హౌస్ జిగేల్మన్నాయి. వేలాది మంది ప్రజలు సిడ్నీ హార్బర్ వద్దకు చేరుకుని నూతన సంవత్సర ఘడియలను ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. తోటివారికి హ్యాపీ న్యూయర్ చెబుతూ 2025లోకి ప్రవేశించారు.

సిడ్నీ హార్బర్ వద్ద న్యూ ఇయర్ సంబరాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు అంతా సిద్ధమవుతున్నారు. మరికొద్ది గంటల్లో న్యూఇయర్ వస్తుండటంతో గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకునేందుకు రకరకాల ప్లాన్స్ చేసుకుంటున్నారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి ఎప్పుడు అవుతుందా? హ్యాపీ న్యూఇయర్ అని ఎప్పుడెప్పుడు చెప్పుకుంటామా? అని ఎదురుచూస్తున్నారు. అయితే అన్ని దేశాల్లో కొత్త ఏడాది ఒకేసారి రాదు. ఒక్కో దేశం ఒక్కో సమయంలో కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతుంది. ఇక భారత్‌లో డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 దాటగానే కొత్త ఏడాది ప్రారంభం అవుతుంది. అయితే, కొన్ని దేశాల్లో ఇప్పటికే కొత్త సంవత్సరం మొదలైపోయింది.

పసిఫిక్ సముద్రంలోని కిరిబాటి దీవి ప్రజలు అందరికంటే ముందుగా కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకే వాళ్లకు న్యూఇయర్ మొదలైపోయింది. కిరిబాటి దీవి తర్వాత న్యూజిలాండ్ కూడా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. భారతీయ కాలమాన ప్రకారం 4.30 గంటలకు వాళ్లకు కొత్త సంవత్సరం మొదలయ్యింది. అద్భుతమైన ఫైర్‌వర్క్స్, హోరెత్తించే మ్యూజిక్‌తో అక్లాండ్ ప్రజలు న్యూఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు. న్యూజిలాండ్ తర్వాత ఆస్ట్రేలియాలో కొత్త ఏడాది ప్రారంభం అవుతుంది. అక్కడ సాయంత్రం 6:30 గంటలకు న్యూఇయర్ మొదలవుతుంది. జపాన్, ఉత్తర కొరియా, దక్షిణ కొరియాలో రాత్రి 8:30 గంటలకు, చైనా, మలేసియా, సింగపూర్, హాంకాంగ్, ఫిలిప్పీన్స్‌లో రాత్రి 9:30 గంటలకు, థాయ్‌లాండ్, వియత్నాం, కాంబోడియాలో రాత్రి 10:30 గంటలకు న్యూఇయర్ మొదలవుతుంది. భారత్ తర్వాత 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతోపాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. అయితే, చివరిగా మాత్రం అమెరికానే న్యూఇయర్‌కు స్వాగతం పలుకుతుంది

**2025కి ఘనంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్**

కొత్త సంవత్సర వేడుకలకు యావత్ ప్రపంచం సిద్ధమయింది. మన దేశంలో కూడా పూర్తిగా సందడి వాతావరణం నెలకొంది. 2025 సంవత్సరానికి న్యూజిలాండ్ ఘనంగా స్వాగతం పలికింది. న్యూజిలాండ్ రాజధాని ఆక్లాండ్ లోని స్కై టవర్ వద్ద న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గ్రాండ్ గా జరిగాయి. మన కాలమానం ప్రకారం సాయంత్రం 3.45 గంటలకు న్యూజిలాండ్ కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి అడుగు పెట్టింది. ఆస్ట్రేలియాలో మన కంటే ఐదున్నర గంటల ముందు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. మన పొరుగు దేశాలు భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు నూతన సంవత్సరంలోకి అడుగుపెడతాయి. రేపు ఉదయం మనకు 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతుంది. రష్యాలో కొత్త సంవత్సర వేడుకలను రెండు సార్లు జరుపుకుంటారు. గ్రెగెరియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 1న.... పాత జూలియన్ క్యాలెండర్ ప్రకారం జనవరి 14న న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటారు. సౌదీ అరేబియా, చైనా, ఇజ్రాయెల్, వియత్నాం దేశాలు జనవరి 1న కొత్త సంవత్సరాన్ని జరుపుకోవు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటారు.

# అంతరిక్షంలో వ్యోమగాములకు 16 సార్లు న్యూఇయర్



విశ్వంపై కొత్త ఏడాది ప్రారంభమైంది. ఇప్పటికే కొన్ని దేశాలు 2025 ఏడాదికి ఘనంగా స్వాగతం పలికాయి. కిరిబాటి దీవి న్యూజిలాండ్ ప్రజలు కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టారు. అయితే, సాధారణంగా భూమ్మీద ఉన్న ప్రజలు కొత్త ఏడాదికి ఎన్నిసార్లు స్వాగతం పలుకుతారు..? ఒక్కసారే కద. అయితే, అంతరిక్షంలోని ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)లో ఉన్న వ్యోమగాములు మాత్రం 16 సార్లు ఈ అనుభూతిని సొంతం చేసుకుంటారట. అందుకు కారణం.. ఒక్కో దేశం ఒక్కోసారి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతాయి. ప్రపంచ దేశాల్లోని ప్రజలు 2025కు ఒకేసారి స్వాగతం పలకగలుగుతారు! కానీ వ్యోమగాములు మాత్రం 16 సార్లు కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతారు. అంతరిక్షంలో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ గంటకు 28 వేల కిలోమీటర్లు తిరుగుతుంది.

ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ గంటకు 28 వేల కిలోమీటర్లు తిరుగుతూ 90 నిమిషాల్లో భూమిచుట్టూ ఒక రౌండ్ పూర్తి చేసుకుంటుంది. అంటే 24 గంటల్లో భూమిచుట్టూ 16 సార్లు తిరుగుతుంది. అందుకే వ్యోమగాములకు కొత్త ఏడాదికి 16సార్లు స్వాగతం పలికే అవకాశం ఉంటుంది. వ్యోమగాములు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి సూర్యోదయాన్ని, ప్రతి 45 నిమిషాలకు ఒకసారి సూర్యాస్తమయాన్ని చూస్తారు.


ఐఎస్ఎస్ గంటకు 28 వేల కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ తిరుగుతుండటమే. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్) గంటకు 28,000 కిలో మీటర్ల వేగంతో తిరుగుతుంది. దీంతో 90 నిమిషాల్లో భూమి చుట్టూ ఒక రౌండ్ పూర్తి చేస్తుంది. ఈ నేపథ్యంలో ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి భూమిపై పగలు, 45 నిమిషాల తర్వాత రాత్రిని చూస్తారు. మరోవైపు ఐఎస్ఎస్ ఒక రోజులో భూమి చుట్టూ 16 సార్లు పరిభ్రమిస్తుంది. దీంతో అందులోని వ్యోమగాములు ప్రతి రోజు 16 సార్లు సూర్యోదయాన్ని, 16 సార్లు సూర్యాస్తమయాన్ని ఆస్వాదిస్తారు. ఈ నేపథ్యంలో ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములు కొత్త ఏడాదిని 16 సార్లు స్వాగతం పలుకుతారు. తద్వారా న్యూఇయర్‌ను 16 సార్లు సెలబ్రేట్ చేసుకునే అరుదైన అవకాశం వారికి లభిస్తుందన్నమాట.

## ఇవే ఈ ఏడాది ఆఖరి సూర్యాస్తమయాలు..
## వివిధ ప్రాంతాల్లోని అరుదైన దృశ్యాలు



'పరుగులు పెడుతది కాలమూ.. నీకోసం ఆగదు ఏ క్షణమూ' అన్నట్లుగా సెకన్‌లు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలు.. ఇలా కాలం కదిలిపోతూనే ఉంటుంది. సూర్యోదయాలు, సూర్యస్తమయాలు ఒకదాని వెంట ఒకటి నిర్విరామంగా జరుగుతూనే ఉంటాయి. మనం ఎక్కడ ఆగినా కాలం మాత్రం ఎవరి కోసం ఆగకుండా పరుగులు పెడుతూనే ఉంటుంది. ఓ ఏడాది గడిచిపోతుంది. మరో సంవత్సరం కొత్తగా వచ్చి చేరుతుంది. ఇలా ఇప్పటివరకు క్రీస్తు శకంలో 2024 సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు ప్రపంచ దేశాలు 2025వ ఏడాదికి ఘనంగా స్వాగతం పలుకుతున్నాయి. న్యూజిలాండ్‌లో ఇప్పటికే నూతన సంవత్సరం సంబురాలు జరుగుతున్నాయి. మరికొన్ని గంటల్లో అన్ని దేశాల్లో కొత్త సంవత్సర సంబురాలు అంబరాన్ని అంటనున్నాయి. మనమూ సంబురాలకు కొన్ని గంటల దూరంలో ఉన్నాం. కానీ అంతకంటే ముందు 2024 ఏడాదికి సంబంధించి సూర్యుడు ఆఖరిసారి అస్తమిస్తున్నాడు. న్యూజిలాండ్ సహా తూర్పు దేశాల్లో ఇప్పటికే సూర్యుడు అస్తమించగా.. మన దేశంలోనూ ఈశాన్య రాష్ట్రాల్లో, అస్సాం, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో సూర్యుడు అస్తమించాడు. మరికొన్ని నిమిషాల్లో దేశమంతటా సూర్యుడు అస్తమించనున్నాడు. ఈ ఏడాది ఆఖరి సూర్యాస్తమయానికి సంబంధించి వివిధ రాష్ట్రాల్లో కెమెరాకు చిక్కిన అరుదైన దృశ్యాలను కింది వీడియోల్లో చూడవచ్చు..

## అతిషి, సంజయ్ సింగ్‌పై
## రూ.10 కోట్ల పరువునష్టం దావా



**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీ నుంచి డబ్బులు తీసుకున్నట్టు తనపై ఆరోపణలు చేసిన ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి, ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌పై పరువునష్టం దావా వేయనున్నట్టు కాంగ్రెస్ నేత, ఈస్ట్ ఢిల్లీ మాజీ ఎంపీ సందీప్ దీక్షిత్ తెలిపారు. మంగళవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నుంచి తాను పెద్దమొత్తంలో డబ్బులు తీసుకున్నట్టు ఐదారు రోజుల క్రితం అతిషి ఆరోపించారని, గత 10-12 ఏళ్లుగా కాంగ్రెస్‌ను, తనను, తన కుటుంబాన్ని వాళ్లు టార్గెట్ చేసుకున్నారని తెలిపారు. తాను పది పన్నిండేళ్లుగా 'ఆప్'ను ఆనేక ప్రశ్నలు వేశానని, ఆయన (కేజ్రీవాల్) షీలా దీక్షిత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 360 పేజీల సాక్షాలున్నాయని చెప్పుకుని తిరిగే వారని వివరించారు. "కేజ్రీవాల్ సీఎం అయిన తర్వాత షీలా దీక్షిత్‌పై సాక్ష్యాలను అడుగుతూ బీజేపీ ప్రతినిధి బృందం ఆయనను కలిసింది. అరవింద్ కేజ్రీవాల్ 360 పేపర్ కటింగ్‌లు తమకు చూపించినట్టు బీజేపీ నేత విజయ్ కుమార్ మల్హోత్రా నాకు చెప్పారు. పేపర్ కటింగ్‌లను సాక్ష్యాలుగా చూపించిన మొదటి వ్యక్తి కేజ్రీవాల్" అని సందీప్ దీక్షిత్ తెలిపారు. బీజేపీ నుంచి తాను డబ్బులు తీసుకున్నట్టు అతిషి ఆరోపించిన రోజే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూశారని, దాంతో తాను మీడియా సమావేశం ఏర్పాటు చేయలేదని ఆయన చెప్పారు. ఈరోజు మీడియా సమావేశం పూర్తి కాగానే అతిషి, సంజయ్ సింగ్‌పై రూ.10 కోట్లకు సివిల్, క్రిమినల్ కేసులు వేస్తానని చెప్పారు. రూ.5 కోట్లు యమునా జలాల ప్రక్షాళన, ఢిల్లీలోని వాయుకాలుష్య నిరోధక చర్యల కోసం రూ.5 కోట్లు విరాళంగా ఇస్తానని తెలిపారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడైన సందీప్ దీక్షిత్.. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్‌పై న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

**సంక్షేమ పథకాలపై విసుర్లు**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ 'ఆప్' ప్రకటించిన సంక్షేమ పథకాలను సందీప్ దీక్షిత్ సూటిగా ప్రశ్నించారు. "ఇప్పుడే ఈ సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేస్తున్నారు? ఇంతకుముందు ఎందుకు చేయలేకపోయారు?" అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాటు వాళ్లే అధికారంలో ఉన్నారనీ, ఆయన జైలుకు వెళ్లడంతో 17 నెలల మంచి సమయం వృథా చేశారని అన్నారు. ఆయన అంతకుముందే రాజీనామా చేసి పెండింగ్ పనులు పూర్తి చేసి ఉండొచ్చని అన్నారు. ఆయన తిరిగి సీఎం అయినా కూడా ఇచ్చిన వాగ్దానాలు, ప్రకటించిన పథకాలు, పనులు పూర్తి చేయడం సాధ్యం కాదని సందీప్ దీక్షిత్ అన్నారు.

## దల్లేవాల్‌కు వైద్య సహాయం..
## పంజాబ్ సర్కార్‌కు మరింత గడువు ఇచ్చిన సుప్రీం



**న్యూఢిల్లీ:** రైతుల డిమాండ్ల సాధన కోసం రైతు నేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారంతో 36వ రోజుకు చేరుకుంది. ఆయనను వైద్య సహాయం అందించాలంటూ పంజాబ్ సర్కార్‌కు సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. అయితే అందుకు తాము చేస్తున్న ప్రయత్నాలను పంజాబ్ ప్రభుత్వం వివరిస్తూ తమకు మరింత గడువు ఇవ్వాలని కోరడంతో అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. దల్లేవాల్ ఆరోగ్య పరిస్థితి, పంజాబ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ సూర్యకాంత్, సుదాన్షు ధులియాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం సమీక్షించింది. పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ హాజరయ్యారు. కోర్టు డిసెంబర్ 20న ఇచ్చిన ఆదేశాలు అమలుకు మరో మూడు రోజులు సమయం ఇవ్వాలని కోరారు. దల్లేవాల్‌ను సమీప ఆసుపత్రికి తరలించేందుకు నిరసన దీక్షా శిబిరం వద్ద రైతు నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్టు చెప్పారు. వైద్య సహాయం అందిస్తామని ఈ నెల 29న వైద్యుల బృందం చెప్పినప్పటికీ దల్లేవాల్ నిరాకరించారని, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా సమస్యలు తలెత్తవచ్చని గుర్మీందర్ కోర్టుకు విన్నవించారు. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని కోర్టును కోరారు. అందుకు అంగీకరించిన న్యాయస్థానం తుదపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరి శిబిరం వద్ద దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. దీనిపై డిసెంబర్ 28న సుప్రీంకోర్టు విచారణ జరిపి పంజాబ్ సర్కార్‌పై మండిపడింది. దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా రైతులు అడ్డుపడటం సరికాదని పేర్కొంది. డిసెంబర్ 31వ తేదీలోగా దల్లేవాల్‌ను ఒప్పించి ఆసుపత్రికి తరలించాలని ఆదేశించింది. అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలని కూడా సూచించింది.

# నాకు హైకమాండ్ ఎవరూ లేరు

-మొదటిపేజీ తరువాయి

పింఛను అందజేశారు. ఏడుకొండలు ఇంట్లో ముఖ్యమంత్రి స్వయంగా కాఫీ చేశారు. కుటుంబసభ్యులకు ఇచ్చి తానూ తాగారు. అనంతరం వారితో మాట్లాడి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఏడుకొండలు కుమారుడు ఇల్లు కట్టుకునేందుకు రుణంతో పాటు అతనికి స్వయం ఉపాధి కోసం బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 5 లక్షల రుణం అందివ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏడుకొండలు సొంతగా నడుపుతున్న టైర్ల షాపుకు ప్రభుత్వం నుంచి రూ. 60 వేలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మరో లబ్ధిదారు శారమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కరోనాలో భర్తను కోల్పోయిన శారమ్మ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ చదువుదామనుకుంటున్న శారమ్మ కుమార్తెకు నీట్ కోచింగ్ ఇప్పించాలని, కుమారుడికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి రూ. 3 లక్షల రుణం అందించాలని అధికారులను ఆదేశించారు.

పేదరికం లేని సమాజం స్థాపించాలని, కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందుకెళ్తున్నాము. దేశంలో 64 లక్షల మంది పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఒక్క ఏపీనే. అలాగే ప్రతినెలా పేదలకు రూ. 4 వేలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రమూ ఏపీనే. అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచి పింఛను ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాము. ఒక రోజు ముందుగా 31వ తేదీనే పింఛను అందిస్తున్నాము. మంచి నాయకత్వం ఉంటే అంతా మంచే జరుగుతుంది. ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందాలన్నదే నా ఆశయం . సిబ్బంది ఇంటి దగ్గర పెన్షన్ ఇవ్వకుండా ఆఫీస్ లో ఇస్తే ఊరుకోము. వెంటనే మెమో పంపిస్తాము. ఫోన్లో జీపీఎస్ ద్వారా వెంటనే సమాచారం మాకు వచ్చేస్తుంది.

జీవితంలో ఎప్పుడూ చూడని విధ్వంసం గత ఐదేళ్లలో చూశాను. అన్ని వ్యవస్థలను దోపిడీ చేసి ధ్వంసం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దారి మళ్లించేశారు. జే ట్యాక్స్ కు భయపడి పారిశ్రామికవేత్తలు ఏపీ వైపే చూడలేదు.



గాడి తప్పిన పాలనను పునరుద్ధరిస్తున్నాను. ఇప్పటికే పేదవాళ్ల ఆకలి తీర్చడానికి 198 అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశాము. అవసరమైతే మరిన్ని పెడతాం. చెత్తపై పన్ను ఎత్తేశాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తివేశాం .మత్స్యకారుల ఉపాధి దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10 శాతం కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎన్డీఏ పాలనలో రైతులకు అన్నీ మంచిరోజులే. డ్రోన్స్ ద్వారా వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తున్నాం. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నాము. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకున్నాను. దేశంలో ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన మన్మోహన్ సింగ్ కు ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా మనం సంతాపం తెలపాలి. చంద్రబాబు నాయుడు కు హెలిపాడ్ వద్ద పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు, సెర్ఫ్ సీఈవో వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు , డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, యరపతినేని శ్రీనివాసరావు, కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస్ , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు.

# రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు..

-మొదటిపేజీ తరువాయి

సమయం ఇస్తామని చెప్పామని... ఇప్పటి నుంచి ప్రభుత్వంపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని తెలిపారు. తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మోసాలను ఎండగడతామని అన్నారు.

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ( ఏడీఆర్ ) ఇచ్చిన నివేదికపై పలు ప్రశ్నలు సంధించారు. రెండెకరాల నుంచి వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తన ఆస్తులపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తమ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో మూడు లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం లక్షా 12 వేల కోట్ల అప్పు చేసిందని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రం శ్రీలంక అయిపోయిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేడు రాష్ట్రాన్ని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో 400 కోట్లు ఉంటే దేశంలోనే ధనిక సీఎం వైఎస్ జగన్ అని ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు.



రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆస్తుల పక్కన ఇంకా ఒకటో రెండో సున్నాలను ఏడీఆర్ మరిచిపోయి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఉంగరాలు, వాచీ, ఫోన్ పెట్టుకోనంత మాత్రన ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర ఆస్తులు లేవంటే ప్రజలు నమ్మరని విమర్శించారు.

వైసీపీకి ఈ ఏడాది చేదు జ్ఞాపకాలు ఇచ్చిందని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎన్నో పాఠాలు నేర్పించాయని తెలిపారు. పార్టీని, నిర్ణయాలను సమీక్షించుకునే అవకాశం కల్పించాయని చెప్పారు. ప్రజలు తీసుకున్న నిర్ణయం మంచిదే అనిపించేలా ఈ కూటమి పాలన లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఈ ఏడాది వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ప్రజలు వ్యత్యాసం చూశారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీ కూటమి పార్టీ అని.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ వైసీపీ అని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాల ఊసే లేదని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒక్కో మహిళకు రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల ఆర్థిక శక్తి క్షీణించిపోయిందని అన్నారు. చివరికి దేవుడి గుడిలోని హుండీలో కూడా డబ్బులు వేయలని దుస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ఇంతకీ చంద్రబాబు తెచ్చిన లక్ష కోట్ల అప్పు అంతా ప్రజలకూ చేరక, పథకాలకూ అమలు కాక ఏమైనట్లు అని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని కూడా అక్కడికి ఎంపీకి తెలియదట అని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ నిర్దేశకత్వంలో ప్రజా వ్యతిరేక పాలనపై వైసీపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## వైసీపీ నేతలు అలా చేస్తే తాట తీస్తాం..

-మొదటిపేజీ తరువాయి

24 గంటల్లో ఘటనాస్థలానికి చేరుకొని ఎంపీడీవోను పరామర్శించారని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం ఉగాది నుంచి ప్రారంభిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

**ఎంపీడీవో జవహర్‌బాబుపై దాడి..**

కాగా.. అన్నమయ్య జిల్లాలో వైసీపీ మూకలు మరోసారి రెచ్చిపోయారు. కూటమి ప్రభుత్వంలోనూ వారి దాడులు కొనసాగుతున్నాయి. అన్నమయ్య జిల్లాలో ఓ అధికారిపై విచక్షణ రహితంగా వైసీపీ మూకలు దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో గాలివీడు ఎంపీడీవో జవహర్‌బాబుకు తీవ్రగాయాలయ్యాయి. వైసీపీ మూకలు మూకుమ్మడిగా ఎంపీడీవోపై దాడికి పాల్పడ్డారు. ఎంపీడీవో జవహర్‌బాబుపై వైసీపీ నేత సుదర్శన్‌రెడ్డి, అనుచరులు కర్రలు, కుర్చీలతో దాడి చేశారు. తలుపుకు గడియపెట్టి ఎంపీడీవో జవహర్‌బాబును ఒంటరిగా చేసి కర్రలు, కుర్చీలు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధిత ఎంపీడీఓ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గది తాళాలు అడిగితే ఇవ్వలేదని అక్కసుతో వైసీపీ నేతలు గొడవకు దిగారని అన్నారు. ఎంపీడీవో జవహర్‌బాబుకు గాయాలవ్వడంతో ఆస్పత్రికి తరలించారు. ఎంపీపీ గది తాళాలు ఇవ్వకపోవడంతోనే తనపై దాడి చేశారని ఎంపీడీవో జవహర్‌బాబు తెలిపారు. టీడీపీ, వైసీపీ శ్రేణులు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అన్నమయ్య జిల్లాలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇరువర్గాలను పోలీసులు అక్కడ నుంచి పంపించివేశారు. ఎంపీడీఓను రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎంపీడీవోను ఫోన్‌లో మంత్రి రాంప్రసాద్, కలెక్టర్ శ్రీధర్ పరామర్శించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు, టీడీపీ నేతలు డిమాండ్ చేశారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు పొడిగింపు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పాటు జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం డిసెంబర్ 31, 2024 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని ప్రకటనలో సంచాలకులు తెలియజేశారు.

## అంతా అమరావతికేనా

-మొదటిపేజీ తరువాయి

కూటమి సర్కార్ ఒకింత వెనకడుగు వేస్తుందన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి.రాజధాని నిర్మాణం కావాలంటే ఉన్నట్లుండి అభివృద్ధి కాదని, కాలానుగుణంగా అక్కడ పరిస్థితులను బట్టి రాజధాని ప్రాంతం విస్తరిస్తుందన్నఅభిప్రాయం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తుంది. కానీ అదే పనిగా ఒకే పనికి ఇన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి అసెంబ్లీ, సచివాలయం భవనాలను నిర్మించడం, అదీ ఇంత హడావిడిగా చేయడం ఎందుకన్న ప్రశ్నలు నెట్టింట వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి రాజధాని అమరావతి ప్రాధాన్యత అంశమేకావచ్చు కానీ, అదే సమయంలో పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు కూడా అంతే అవసరమని చెబుతున్నారు. భారీగా అప్పులను సేకరించి వాటిని రాజధాని ఒక్కదానికే ఖర్చు చేయడం ఎంత వరకూ సబబని కొందరు సూటిగానే ప్రశ్నిస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులకు తొలి విడతే ఇన్ని వేల కోట్లు ఖర్చు చేస్తే వ్యయం లక్ష కోట్లు దాటే అవకాశం లేకపోలేదన్న అనుమానం కలుగుతుంది. రాజధానితో లక్షల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పిన చంద్రబాబు లక్ష కోట్లు అప్పులు చేసి మరీ అమరావతికి అందాలను తేవడం అవసరమా? అన్న ప్రశ్నలు కూటమి పార్టీలను ఇబ్బంది పెడుతున్నాయి.టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వస్తే రాజధాని అమరావతికి ప్రాధాన్యత ఇస్తారని అందరూ ఊహించిందే. అయితే అదే సమయంలో ఆయన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, సూపర్ సిక్స్ హామీలు, ఎన్నికల మ్యానిఫెస్టోను చూసి జనం కూటమి పార్టీల వైపు మొగ్గారు. ఏదైనా సమతుల్యంతో పనులు జరగాలి. ఇటు అభివృద్ధి పనులు, అటు సంక్షేమం సమానంగా జరుపుకుంటూ వెళితే ప్రజల్లో కూడా ఎలాంటి వ్యతిరేకత రాదని, కానీ వేల కోట్ల నిధులు అమరావతిలో కుమ్మరించడంపై సొంత పార్టీ నేతల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. రాజధానిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలు ఉన్నందున, వాటిని మళ్లీ నిర్మించకుండా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై పెడితే బాగుంటుందన్న సూచనలు కూడా వెలువడుతున్నాయి.అమరావతి అభివృద్ధి చెందినంత మాత్రాన పోలో మంటూ పెట్టుబడులు వచ్చిపడతాయా? అన్న ప్రశ్నలు కూడా వినపడుతున్నాయి. సొంత పార్టీ క్యాడర్ కూడా ఈ విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్ననిర్ణయాలపై పెదవి విరుస్తుంది. ప్రజల్లో వ్యతిరేకత రాకుండా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి మాటనిలబెట్టుకునే ప్రయత్నం చేయాలి తప్పించి, నిధులన్నీఒకేచోట కుమ్మరించడం ఎంత వరకూ సబబని మరి కొందరు సోషల్ మీడియాలో నేరుగా పార్టీ నేతలను నిలదీస్తూనే

# నదుల అనుసంధానంపై ప్రధాన గురి....

**విజయవాడ :** ఏటా వరదల సమయంలో సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. గోదావరి నదిలో కడలి పాలవుతున్న వేలాది టిఎంసీల నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ద్వారా కరవు పారద్రోలాలని యోచిస్తోంది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు.గోదావరి జలాలను బనకచర్లకు తరలించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌లో పది సూత్రాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవరకూ సీమకు నీళ్లివ్వాలనే ఆలోచన ఎవరూ చేయలేదు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో ఒక ఒప్పందం జరిగిందని, ఆ సందర్భంలో శ్రీశైలం నుంచి తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు కెనాల్ నీరివ్వడానికి తాను సిద్ధంగా ఉన్నామని అన్నారని గుర్తు చేశారు. తెలుగుగంగ ద్వారా రాయలసీమ, తమిళనాడుకు నీరిచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ, ఏపీలో ఉన్న 90 శాతం ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తిచేసిన ఘనత టీడీపీది. గండికోట, కండలేరు, సోమశిల ఇలా అనేక ప్రాజెక్టులు నిర్మించాం. 2014 రాష్ట్ర విభజన సమయంలో నాటి కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. తెలంగాణలోని 7 మండలాలను ఏపీకి ఇస్తేనే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రధాని మోదీకి చెప్పగా 7 మండలాలను ఏపీలో కలుపుతూ ఆర్డినెన్స్ తెచ్చారు. నీటి విషయంలో ఎన్టీఆర్ ముందుచూపుతో ఆలోచన చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు పునాదిరాయి వేశాను. ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రారంభించి పూర్తిచేశానన్నారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా పోయే 3 వేల టీఎంసీల నీటిలో 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టడమే ఈ ప్రాజెక్టు చేపట్టడం వెనుక ముఖ్య ఉద్దేశమని వివరించారు.ప్రాజెక్టు పూర్తైతే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మూడు దశల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. పోలవరం నుంచి కృష్ణా నదికి నీరు మళ్లించడం మొదటి దశ కాగా, రెండోదశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి నీళ్లు తరలిస్తామన్నారు.మూడోదశలో బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్లకు నీటిని మళ్లిస్తాము. గోదావరి నీటిని కృష్ణా నదికి దాని నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు తరలిస్తాము. ఈ ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. పెన్నా నది ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాలో కరవును అరికట్టవచ్చన్నారు.వర్షపాతం ఎక్కువగా ఉన్నా నీటి కొరత ఉందని రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరవు వల్ల సాగు దెబ్బతింది. సకాలంలో నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమను రతనాల సీమగా మార్చవచ్చు. గతంలో అనంతపురంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉండేది. మా ప్రభుత్వంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంతో తలసరి ఆదాయం 4-5 శాతానికి చేరింది. పట్టిసీమ రాకతో సకాలంలో పంట చేతికి అందుతోంది. 1970లో 371 టీఎంసీల నీరు 1994లో 5,959 టీఎంసీ నీరు 2024లో 4,114 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయిందని వివరించారు.ఈ 50 ఏళ్లలో సగటున యేడాదికి 3 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. ఈసారి వరుణుడు కరుణించడం, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతగా పనిచేయడంలో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో కలిపి 983 టీఎంసీలు నీటి నిల్వ ఉందని ప్రస్తుతం రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 729 టీఎంసీలుగా ఉందన్నారు. నదుల అనుసంధానం చేసి ఎక్కడికక్కడ రిజర్వాయర్లు కడితే రాష్ట్రంలో నీటి సమస్య అనేదే ఉండదన్నారు.

**డెల్టాకు ... రాయలసీమకు**

రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్ల కు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగా గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. పోలవరంతో పాటు కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్యరూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.బనకచర్ల ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టిఎంసిల నీటిని వినియోగించవచ్చు.ఎగువున ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటిలో కనీసం 280 టిఎంసిల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు.మొదట గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు.బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, ౹ాఖీఃఅ, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.ఈ ప్రాజెక్టు పూర్తైతే ఎంత దుర్భర పరిస్థితులున్నా సీమ జిల్లాలకు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అసవరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టిఎంసిల నీటిని సీమకు తరలిస్తారు.పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టిఎంసి నీటిని తరలిస్తారు. ఒక టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడికాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది. పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు.అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరి కి వరదల సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయం పై విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధాన్యంతో ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని...

## సంపాదకీయం

# కొత్త ఆశలతో స్వాగతం పలకండి

క్యాలెండర్ మారిపోయింది... కొత్త క్యాలెండర్ వచ్చేసింది.. కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేశాం,,,. 2024కి వీడ్కోలు పలికి.. సరికొత్త ఆశలతో 2025ను ఆహ్వానించాము..గడిచిన క్షణాల నుంచి మంచిని తీసుకొని రాబోయే కాలం లో విజయాల వైపు నడిచేందుకు న్యూ ఇయర్ తీర్మానాల్లో భాగంగా వారి డైరీలో ప్రణాళికలు రాసుకుంటున్నారు.ఇప్పటి వరకు చేయాలనుకున్నవి చేయలేకపోవడానికి కారణాలను పరిశీలించుకొని ఇకపై వచ్చే రోజుల్లో అన్ని సక్రమంగా చేసుకునేలా తమ కు తాము సూచనలు చేసుకుంటున్నారు. కొందరు రోజూ ఉదయం వాకింగ్ చేయడం, ఇంకొందరు జిమ్‌కు వెళ్లడం, మరికొందరు పుస్తకాలు చదవడం, కొత్త భాషలు నేర్చుకోవడం, ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం తదితర లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కొత్త ఏడాది.. కొత్తగా స్టార్ట్ చేయాలి. అలవాట్లు, అభిరుచుల విషయంలోనూ కొన్ని రిజల్యూషన్స్ తీసుకోవాలి. అప్పుడే మన జీవితం కూడా కొత్తగా ఉంటుంది. వ్యక్తిగతంగానూ కొన్ని విషయాల్లో నియమాలు పెట్టుకోవాలి. లేదంటే కొత్త అనుకుంటూనే పాత రోతలోనే మిగిలిపోతాం. అందుకే మీలోని చెడును వదిలిపెట్టేయాలనే నియమం పెట్టుకోండి. రాబోయే ఏడాది దాన్ని సాధించడం కోసం కష్టపడాలి. వాటిని ఏదో రెండు మూడు రోజులు కాకుండా.. మీ మాటే శాసనంగా నిరంతరం ఫాలో అయితే మీకు మంచిది. మీ న్యూ ఇయర్ రిజల్యూషన్స్ మీ వ్యక్తిగత వృద్ధి కోసమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా చూసుకోండి.మీ ప్రియమైనవారితో మీ సంబంధాలను పెంచుకోండి. వారికి ప్రాధాన్యం ఇవ్వండి. మీకు విలువ ఇస్తున్నారు కదా అని వారిని లైట్ తీసుకోకండి. మీ కుటుంబం, స్నేహితులు లేదా సహోద్యోగులు కావచ్చు. వారితో మంచి రిలేషన్ ఏర్పరచుకోవడానికి సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టడానికి ప్రయత్నించండి. ఇది మీ బంధాన్ని బలోపేతం చేస్తుంది. మీ మానసిక శ్రేయస్సుకు సానుకూలంగా దోహదం చేస్తుంది.కొత్త విషయాలను అన్వేషించడానికి, ప్రయత్నించడానికి, కొత్త అనుభవాలను పొందడానికి ట్రై చేయండి. ఇది జీవితానికి గొప్ప అనుభవాన్ని అందిస్తుంది. కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం కోసం తలుపులను తెరిచి ఉంచండి. కొత్త అభిరుచిని కనుగొనండి. కొత్త విషయాలు తెలుసుకోండి. దానికోసం రీసెర్చ్ చేయండి. ఇది మీకు సబ్జెక్ట్ పెరిగేలా చేస్తుంది. అప్పుడు మీ మీద మీకు నమ్మకం పెరుగుతుంది.ఈ ఆధునిక జీవితంలో పర్యావరణంపై ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ప్రయత్నం చిన్నదైనా పర్యావరణంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అలాగే మీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను మంచి కోసం ఉపయోగించండి. ఆన్‌లైన్‌లో ఉన్నవన్నీ నిజం కాదని గుర్తుంచుకోండి. అందులోని మంచిని మాత్రమే స్వీకరించాలి. మంచి కంటెంట్‌ను మాత్రమే షేర్ చేయండి. వీలైతే సోషల్ మీడియా తక్కువగా వాడండి.జీవితంలో ఎల్లప్పుడూ ఆరోగ్యమే మీ ప్రాధాన్యతగా ఉండాలి. వచ్చే ఏడాది సమతుల్యమైన, మరింత అనుకూలమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రయత్నించండి. వ్యాయామం కోసం ఓ అరగంట కేటాయించండి. మీ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. ఇది మీ శరీరంలో శ్వాస నియంత్రణ, జ్ఞాపకశక్తి మెరుగుపరుస్తుంది. అలాగే ఆర్థికంగా నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇందుకోసం ఖర్చులను తగ్గించుకోండి. కష్టపడి పని చేయాలి, లక్ష్యాల కోసం నిజాయితీగా ప్రయత్నించాలి. వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబ సభ్యుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా పొదుపు, ఖర్చు గురించి తెలియజేయండి. కొన్ని స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. సంపద పెరుగుతుందనుకునే విషయాల్లో పెట్టుబడులు పెట్టండి.మరో ముఖ్యమైన విషయం కొత్త ఏడాది అంటే పార్టీలు మాత్రమే కాదు. మత్తులో ఊగిపోవడం అంతకన్నా కాదు. రాబోయే ఏడాది జీవితం ఎంత అందంగా ఉండాలని మీరు కోరుకున్నా? మీ చుట్టూ ఉన్న పరిస్థితులు అందుకు దోహదపడాలి. చుట్టూ చీకట్లు అలముకుని ఉంటే మీరొక్కరే వెలుగులో బతకడం అసాధ్యం. కనుక సమాజాన్ని పట్టిపీడుస్తున్న అంధకారాన్ని పారద్రోలడం కూడా మన లక్ష్యాల్లో ఓ భాగంగా ఉండాలి. ఈ ఏడాదిలోనైనా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తామంటూ.. సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతుండటం విశేషం.

# ఆధునిక భారతదేశానికి రూపశిల్పి మీనన్

ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాలల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు వారి రాజ్యాంగ సలహాదారుగా సేవలందించిన ప్రతిభా శాలి, సమర్థ అధికారి ఆయన. స్వతంత్ర భారత దేశంలో, అధికార బదిలీల కీలక పాత్ర ధారిగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల శాఖ కార్యదర్శిగా, తరువాత ఒడిశా గవర్నర్‌గా పని చేశాడు. దేశం లోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన ఆయన అసమాన ప్రతిభతో అత్యున్నత స్థాయి భారతీయ అధికారిగా ఎదిగాడు. ఆయనే ఆధునిక భారతదేశానికి రూపశిల్పి వి. పి. మీనన్. వప్పల పంగుణ్ణి మీనన్ (1893 సెప్టెంబరు 30 – 1965 డిసెంబరు 31) భారతీయ సివిల్ సర్వీసెస్ అధికారి. ఆయన భారత దేశపు చిట్ట చివరి లిన్లిత్‌గో, వేవెల్, మౌంట్ బాటన్ అనే చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు రాజ్యాంగ సలహాదారు అయ్యాడు. రాజ్యాంగ సలహాదారుగా, రాజకీయ సంస్కర ణల కమిషనర్ గానూ పని చేశాడు. బ్రిటీష్ ప్రభుత్వం నుంచి బ్రిటీష్ ఇండియాకు స్వతంత్రం రావడంలో అత్యంత కీలకమైన అధికార బదిలీలోని భారత విభజన, భారత స్వాతంత్ర్య చట్టం, భారతదేశ ఏకీకరణ, భారత రాజ్యాంగ రచన వంటి అంశాల్లో బ్రిటీష్ ప్రభు త్వానికి, కొత్తగా ఏర్పడిన భారత ప్రభుత్వానికి సహకరిస్తూ కీలక బాధ్యతలు నిర్వర్తించాడు. బ్రిటీష్, భారతీయ అధికారులచే విశ్వసించ బడిన మీనన్ ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చాడు. ఒట్టప్పలంలోని పనమన్న వద్ద 1893 సెప్టెంబరు 30న జన్మించాడు. 13 సంవత్స రాల వయస్సులో, నిర్మాణ కార్మికుడిగా, బొగ్గు గని కార్మికు డిగా, ఫ్యాక్టరీలో వరుసగా పని చేయడానికి పాఠశాలను విడిచి పెట్టాడు. 8వ తరగతి వరకు మాత్రమే చదివిన మీనన్, రెండు వేళ్లతో టైప్ చేయడం నేర్చిన తరువాత, 1929లో సిమ్లాలో భారత పరిపాలనలో హోం శాఖలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరాడు.1947 నాటికి, మీనన్ వైస్రాయ్ సిబ్బందిలో అత్యంత సీనియర్ పోస్టుకు ఎదిగాడు, మౌంట్ బాటన్ విశ్వాసాన్ని, ప్రేమను పొందాడు.



స్వాతంత్ర్యానికి ముందు భారత గవర్నర్ జనరల్‌కు రాజ్యాంగ సలహాదారుగా మారారు. అంతకు ముందు, బ్రిటిష్ వలస రాజ్యాల సంస్కరణ కార్యాలయంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహిం చాడు. 1942–47 మధ్య సంస్కర ణల కమిషనర్‌గా పనిచేశాడు. 1946లో బ్రిటిష్ వైస్రాయ్‌కు రాజ కీయ సంస్కరణల కమిషనర్‌గా నియమితు డయ్యాడు.1947–51 సంవత్స రాలలో రాష్ట్ర మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా నియమించ బడ్డాడు. మౌంట్ బాటన్ ప్రణాళి కకు ప్రత్యామ్నాయంగా దేశ విభజ నకు సంబంధించి ఆయన రూపొం దించిన ముసాయిదా, ముఖ్యంగా ముగ్గురు ప్రముఖులు...నెహ్రూ, పటేల్, మౌంట్ బాటన్ల ఏకకాల ఆమోదం పొందింది. భారత బ్రిటిష్ ప్రభుత్వానికి రాజ్యాంగ సలహా దారుగా, స్వాతంత్ర్యం అనంతరం, అధికార మార్పిడి, రాష్ట్రం యొక్క రాజ్యాంగ విషయాలు, ప్రధానంగా సార్వ భౌమాధికారం, పాలన, ఫెడరల్ యూనియన్, యూనిట్ల మధ్య అధికార పంపిణీకి సంబంధించిన విధానాలపై మీనన్ చేసిన కృషి అనన్య సామాన్యం.

భారత దేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిన ప్రసిద్ధ ప్రణాళికను సిద్ధం చేసింది మీనన్. తన పుస్తకం 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఇన్ ఇండియా'లో, ప్రత్యామ్నాయ ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయడానికి తనకు రెండు లేదా మూడు గంటలు మాత్రమే సమయం ఎలా పట్టిందో గ్రంథస్థం చేశాడు. ఆయన ప్రణాళికను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మహమ్మద్ అలీ జిన్నా అంగీక రించారు. మీనన్ సర్దార్ పటేల్‌తో కలిసి 500 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలను యూనియన్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంపై పనిచేశాడు. ఈ విషయంలో వాస్తవంగా పటేల్ కన్నా మీనన్ చేసిన కృషియే ఎక్కువ. మంత్రిత్వ శాఖ మరియు వివిధ భారతీయ రాచరిక పాలనల మధ్య మంచి సంబంధాన్ని పెంపొందించ డానికి దౌత్యాన్ని ఉపయోగించాడు. పటేల్ రాయబారిగా వ్యవహరించాడు. భావి భారత స్వతంత్ర దేశానికి ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించడానికి అయిష్టంగా ఉన్న రాజులు, పాలకులతో ఒప్పందాలు కుదుర్చు కున్నాడు. మీనన్ తన రచనలైన రెండు సంపుటాలలో స్వతంత్ర్య భారతదేశం, పాకిస్తాన్ రెండు సార్వభౌమ రాజ్యాల ఆవిర్భావానికి దారితీసిన సంఘటనల చారిత్రక నేపథ్యం వివరించారు. 500 పైగా రాచరిక రాష్ట్రాలను స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయ డంలో ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కు సహాయం చేసిన ఘనత వహించిన మీనన్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు. ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. ఆయన స్థాపించిన విపి మీనన్ అవార్డు మాత్రమే గుర్తుగా ఉంది. బ్రిటీష్ మరియు స్వతంత్ర భారత దేశ సమర్థ అధికారి, డిసెంబర్ 31, 1965న 72 సంవత్సరాల వయస్సులో బెంగళూరులోని కంటోన్మెంట్‌లోని కుక్ టౌన్‌లో మరణించాడు.

# బుడ్డా వెంగళరెడ్డి వర్ధంతి

కర్నూలు జిల్లా కోవెలకుంట్ల తాలూకాలోని ఉయ్యాలవాడ గ్రామం ఇరువురు విశిష్ట వ్యక్తులకు జన్మ స్థలంగా నిలిచింది. బ్రిటిషు వారి నెదిరించి 1846లో ఉరికంబ మెక్కిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి ఒకరైతే, 1900 సంవత్సరంలో తుది శ్వాస వరకూ మూర్తీభవించిన దాతృత్వంగా పేరొందిన బుడ్డా వెంగళరెడ్డి మరొకరు. ఉయ్యాల వాడ నరసింహారెడ్డి బ్రిటీష్ వారితో పోరాడి పేరు తెచ్చుకుంటే, ప్రభు త్వంతో సఖ్యతగా మెలుగుతూనే ప్రజలకు సేవ చేశాడు అదే ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బుడ్డా వెంగళరెడ్డి. తన దాతృ త్వంలో అప్పటి బ్రిటీష్ రాణి క్వీన్ విక్టోరియానే ఆకట్టుకున్న వ్యక్తి బుడ్డా వెంగళరెడ్డి. ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని 'రేనాడు సూర్యుడు' అంటారు. బుడ్డ వెంగళ రెడ్డిని 'రేనాటి చంద్రుడు' అంటారు. సిపాయిల తిరుగుబాటుకు ముందే తెల్ల దొరల తలలు తెగిన అరివీర భయం కరుడు నరసింహారెడ్డి అయితే ఎముకలేని చేయి కలిగి అభినవ దానకర్ణుడు అని పేరెన్నిక గన్నారు వెంగళ రెడ్డి.

బుడ్డా వెంగళరెడ్డి (జనవరి 1, 1840 – డిసెంబరు 31, 1900) కర్నూలు జిల్లా, ఉయ్యాలవాడ గ్రామంలో సంపన్న రైతు కుటుం బంలో నల్లపురెడ్డి, వెంకటమ్మ దంపతులను జన్మించారు. పెద్దగా చదవక పోయినా తల్లినుండి దానగుణాన్ని, దాని గొప్పదనాన్ని గ్రహించారు. సంతానం కలుగ నందున తన తమ్ముని కుమారుని దత్తత తీసుకున్నారు. బాల్యం నుండే దానగుణం ఆయన వెంట నడిచింది. ఆపన్నులకు ఆసరా అందించడమే ఆయనకు నిత్య కృత్యంగా మారింది. కరవు బారిన పడిన పేదలకు తన ఆపన్న హస్తం చాచి కడుపు నిండా అన్నం పెట్టి కలియుగ దానకర్ణుడని పేరుపొందిన బుడ్డా వెంగళరెడ్డి. తనకు ఉన్నాదంతా దానం చేసిన మహానుభావుని దాతృత్వానికి పరాయి పాలకులు సైతం ఆశ్చర్య పోయారు. అందుకే విక్టోరియా మహారాణి ఆయన సేవలను గుర్తించి బంగారు పతకాన్ని బహుమానంగా



ఇచ్చింది. బుడ్డ వెంగళరెడ్డి (1840 – 1900) 1866 కాలంలో సంభవించిన డొక్కల కరువు కాలంలో తన ఆస్తినంతా ధారపోసి ఎంతోమంది ప్రాణాల్ని కాపాడిన మహా దాత. పలు ప్రాంతాల నుండి తండోప తండాలుగా ఉయ్యాలవాడ చేరి రెడ్డిని ఆశ్రయించారు. వారి దీన స్థితిని అర్ధంచేసుకున్న రెడ్డి ఇంట్లో ఉన్న ఆరు పుట్ల ధాన్యాన్ని గంజి కాయించి వేలాది కుటుంబాల ఆకలి తీర్చారు. పూటకు ఎనిమిది వేలకు తక్కువ కాకుండా ఈ కరవు కాలంలో బుడ్డ వెంగళరెడ్డి కరవు పీడితులైన ప్రజలకు మూడు నెలల పాటూ అన్న వస్త్రాలు ఇచ్చి కన్న తండ్రి లాగా కాపాడాడు. రాయల సీమలో పుట్టిన అపర దానకర్ణుడు వెంగళరెడ్డి. వంటమనిషి గంగన్న ఆకాలంలో చేసిన సేవలకు మెచ్చిన రెడ్డి అతనికొక బంగారు కడియం తొడిగి సత్కరించారు. అనంతర కాలంలో స్వగ్రామంలో పాఠశాలను నెలకొల్పి విద్యాదానం చేశారు. రెడ్డి సేవలను గుర్తించి విక్టోరియా బంగారు పతకాన్ని బహూక రించింది. ఢిల్లీలో 1877 జనవరి 1వ తేదీన జరిగిన సన్మాన సభలో బంగారు పతక బహూకరణ జరిగింది. ఆ బంగారు పతకముపై క్రింది విధంగా చెక్కబడింది. "1866వ సంవత్సరంలో సంభవిం చిన క్షామకాలమందు, నిరాధా రంగా నుండిన, తన స్వదేశస్థుల పట్ల జరిపించిన ఉత్కృష్ట ఔదార్యం నకు హర్ మైజెస్టి రాణిగారి వల్ల చేయబడిన శ్రేష్టమైన గణ్యతకు ఆనవాలుగా బుడ్డా వెంగళరెడ్డి గారికి బహుమాన మివ్వబడినది." ప్రభుత్వం ఈయన్ను ప్రావిన్సియల్ జ్యూరీ యొక్క సభ్యునిగానూ, మద్రాసు గవర్నరు కౌన్సిల్ గౌరవ సభ్యుని గానూ చేసింది. ఆయన చేసిన దానాలు అపూ ర్వాలు, అసమానాలు, నిత్య జ్ఞాపకాలు. రెడ్డి ప్రతి సంవత్సరం శివరాత్రి నాడు స్వగ్రామంలోని అగస్తేశ్వర దేవాలయంలో ఉత్సవాలు జరిపి, పండితులను సత్కరించి, అన్న దానాలు చేసేవారు. మహాదాతగా పేరుగాంచిన వెంగళ రెడ్డి 1900 డిసెంబరు 31న ఈ లోకాన్ని వదిలి వెళ్ళినా, ఆయన కీర్తి ఆచంద్రతారార్కంగా నిలుస్తుంది. ఆయనను జ్ఞాపకం చేసుకుంటూ ఇప్పటికీ ఆ ప్రాంత ప్రజలు వివిధ జానపద కళలలో ఆయన గొప్పతనాన్ని కీర్తిస్తుం టారు. వెంగళరెడ్డి దాతృ త్వమూ కావ్యవస్తువు అయ్యింది. జాన పదులు వెంగళరెడ్డి మీద పాటలు కట్టి పాడుకున్నారు. కవులు, రచయి తలు కావ్యాలు, నవలలు, నాట కాలు, బుర్రకథలు రచిం చారు. ఎందరో పరిశోధనలు చేశారు. బుడ్డా వెంగళరెడ్డి దాన గుణం , గొప్పతనం గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# వైవిధ్య భరిత భారతంలో నూతన సంవత్సర వేడుకలు

భిన్నత్వంలో ఏకత్వం సువిశాల సుందర భారత జన నందన వనం. ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు వేరైనా నా భరతమాత కంఠాన చేరిన పలు పుష్పాలు ఏరి కూర్చిన అలంకరించిన సుగంధ మాల. ఇక్కడి వైవిధ్యత స్వదేశీయులకు గర్వకారణం, విదేశీయులకు ఈర్ష్యాజనకం. ఆధునిక పాశ్చాత్య సమాజం ప్రతి ఏట ఘనంగా జరుపుకునే 2025 నూతన సంవత్సర వేడుకలు నేడు ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రచారంలోకి రావడం, భారతీయులు కూడా ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించుకోవడం చూస్తున్నాం. 1582లో రోమన్ క్యాథలిక్ చర్చ్ 'పోప్ గ్రిగోరీ' స్థాపించిన గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏట 31 డిసెంబర్, 01 జనవరి రోజుల్లో గడిచిన 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, రానున్న 2025 నూతన సంవత్సరానికి ఆహ్వానం తెలుపుతూ వయోభేదం లేకుండా పిల్లలు, పెద్దలు అందరూ కలిసి ఆ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. నూతన సంవత్సర దినం రోజు ప్రభుత్వ సెలవు కానప్పటికీ ఇండియాలో ఆపాలగోపాలం 31 డిసెంబర్ రాత్రి నుంచి 01 జనవరి వరకు ఉత్సవాలు, పార్టీలు, సినిమాలు చూడడం, టివీ కార్యక్రమాలను తిలకించడం, కేకులు కట్ చేయడం, రెస్టారెంట్లు/రిసార్టుల్లో గడపడం, నూతన వస్త్రాలు ధరించడం, దేవాలయాలు/చర్చిలకు వెళ్లడం, నూతన సంవత్సర వేళ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకోవడం లాంటివి సర్వసాధారణంగా జరుగుతుంటాయి.

**సువిశాల భారతంలో వివిధ వైవిధ్యభరిత నూతన సంతవత్సర వేడుకలు:**

భారత దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలు, సాంప్రదాయాలు, భాషల 1.42 బిలియన్ల జనులు చాంద్ర మాన క్యాలెండర్ ప్రకారం తమ తమ నూతన సం వత్సర పండుగలను పంటలు కోసే సీజన్‌లో నిర్వహించుకోవడం అనాదిగా ఆనవాయితీగా వస్తున్నది. తెలుగు, కన్నడ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను "ఉగాది పండుగ" రూపంలో జరుపుకుంటున్నారు. అదే విధంగా పంజాబీలు "బైసాకీ పండుగ"ను, గుజరాతీలు "బెస్తు వరస్ పండుగ"ను, బీహార్/ఝార?ండ్‌లో "జూడె శీతల్"ను, ఈశాన్య రాష్ట్రాలు "బోహగ్ బిహూ పండుగ"ను, మహారాష్ట్రలో "గుడి పడ్వా పండుగ"ను, సింధీలు "చెట్టీ ఛాంద్? పండుగ"ను, కాశ్మీరీ హిందువులు "నవ తేజ్ పండుగ"ను, పార్సీలు "జెమ్షేడీ నవ్రోజి పండుగ"ను, కేరళలో "విషు పండుగ"ను, తమిళ నాడులో "పుతండు పండుగ"ను, ఒడిసాలో "పాన సంక్రాంతి పండుగ"ను, అస్సాంలో "బోహగ్ బిహూ పండుగ"ను, ముస్లిమ్‌లు హిజ్రీ క్యాలెండర్ ప్రకారం తమ తమ నూతన సంవత్సర పండుగలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ కొత్త సంవత్సర వేడుకలతో పాటు 'గ్రిగోరియన్ క్యాలెండర్' ప్రకారం 01 జనవరి రోజున కూడా "న్యూ ఇయర్ డే" వేడుకలను ఘనంగా జరుపుకోవడం విశేషం.

**2024 సింహావలోకనం – 2025లో చేపట్టవలసిన సత్కార్యాల తీర్మానాలు చేసుకుందాం:**

భారత దేశవ్యాప్తంగా గ్రామాల నుండి మహానగరాల వరకు నూతన సంవత్సర వేడుకలను 31 రాత్రి నుంచి 01 జనవరి వరకు నిర్వహించుకోవడం, ఏటేటా ఈ సంస్కృతి పెరిగి పోవడం, పలు సందర్భాల్లో పరిధిలో దాటడం గమనిస్తున్నాం. మనకే స్వంతమైన నూతన సంవత్సర వేడుకల నిర్వహణను నిర్లక్ష్యం చేయకుండా వాటిని ఘనంగా జరుపుకుంటూనే 01 జనవరి "న్యూ ఇయర్ వేడుక"లను కూడా జరుపుకుందాం. 2024లో మనం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ, 2024 వైఫల్యాల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటూ, 2025లో మనం చేపట్టవలసిన కార్యాలను నిర్ణయించుకొని, సాఫల్య సిద్ధికి సకల శక్తియుక్తులను ఒడ్డి ప్రతి ఏటా ఆశించిన స్థాయిలో ముందడుగు వేద్దాం, మనం ఎదుగుతూ మన దేశాభివృద్ధికి ఊతం ఇద్దాం.

**పెరుగుతన్న పాశ్చాత్య వింత పోకడలు:**

"పొరుగింటి పుల్ల కూర రుచి"గానే ఉంటుందని, "ఘర్‌కా మర్గీ దాల్ కీ బరాబర్" అవుతున్నదని గమనించి మన సంస్కృతులను కాపాడుకుంటూనే ఇతరుల వేడుకల్లో సహితం పాల్గొందాం. మన మహానగరాలు ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాదు లాంటి నగరాల వీధులు 31 డిసెంబర్ రాత్రి యువతతో నిండి పోవడం, బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసుకోవడం, పిచ్చి ముదిరి అతిగా ఆల్కహాల్ సేవించి వాహనాలు నడపడం లేదా నడి వీధుల్లో వికారమైన నృత్యాలు చేయడం, పబ్బుల్లో గబ్బు పనులు చేయడం లాంటి విపరీతాలను చూస్తున్నాం. పర్వదినాలు, వేడుకలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఇతరులు అసహ్యించుకునే దుస్థితిలోకి జారవద్దని గమనిద్దాం. మన ప్రవర్తన మన వారినే ఇబ్బంది పెట్టే విధం ఉండకూడదని గమనిద్దాం.

# సిపిఎం పార్టీ కార్యాలయం నందు కరపత్రాలు విడుదల.




గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: ఈరోజు గుంతకల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ ఆఫీసు నందు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి కుటుంబము సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరింది .రాష్ట్ర ప్రజల జీవితాలు మరింత మెరుగుపడాలని కోరుకుంటున్నామన్నారు. స్వేచ్ఛ, సామరస్యం, సమానత్వం ప్రజల మధ్య నెలకొని ఉన్నప్పుడే ఏ అభివృద్ధికైనా ప్రయోజనం, సుస్థిరత తోడు అవుతాయని నిజమైన ప్రజాస్వామ్యానికి అర్థం ఇదేనని తెలిపారు. సాటి మానవులను అంటరాని వారిగా పరిగణించే అమానవీయ ఆచారాలు, స్త్రీలను తక్కువగా చూస్తూ వారిని అత్యాచారాలకు, వేధింపులకు గురి చేసే పురుషాధిక్య ధోరణులు అనాగరికమైన మూఢ విశ్వాసాలు నేటి కృత్రిమ మేధస్సు యుగంలో సైతం కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవన్నీ మన ప్రగతికి ఆటంకాలుగా ఉన్నాయడంలో ఎటువంటి సందేహం లేదని దేశాభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ అవలక్షణాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. మత విశ్వాసాలను, రాజకీయాన్ని దేనికదిగా వేరుగా ఉంచాలని, మతాన్ని రాజకీయాల్లోకి ,పబ్లిక్ లోకి తీసుకురాకూడదని ,మతం వ్యక్తి యొక్క ప్రైవేట్ వ్యవహారంగా మాత్రమే చూడాలని మన జాతిపిత గాంధీ నిత్యం ఇదే చెప్పే వారిని, అదే స్ఫూర్తితో డాక్టర్ అంబేద్కర్ లౌకిక భారత రాజ్యాంగం రూపొందిందని తెలిపారు. మత స్వేచ్ఛ ప్రజల వ్యక్తిగత హక్కు అన్ని మత విశ్వాసాల ప్రజలకు భరోసా కల్పించాల్సిన కేంద్రం మైనార్టీల మీద దాడులు చేస్తున్న దుష్టశక్తులకు తోడ్పాటు ఇస్తున్నదని విమర్శించారు. బంగ్లాదేశ్ లో మైనార్టీలు గా ఉన్న హిందువుల పై జరుగుతున్న దాడుల్ని సిపిఎం పార్టీ ఖండిస్తుందని తెలిపారు. మనదేశంలో మైనార్టీలకు కూడా భద్రత కల్పించాలని కోరుతున్నామని ,అదే సమయంలో మతోన్మాదం ఏ పేరుతో ఉన ఖండించాల్సిందేనని మతాలతో సంబంధం లేకుండా ఉగ్రవాదాన్ని వ్యతిరేకించాలని కోరారు. ఉగ్రవాదం ,అర్బన్ నక్సలిజం పేరుతో, పౌర హక్కులను హరించడం, మేధావుల అక్రమ అరెస్టులను సిపిఎం పార్టీ ఖండిస్తుందని తెలిపారు. సంవత్సరం పైగా మణిపూర్ రాష్ట్రం కాష్టంలా కాలుతున్న దాని వైపు చూసే తీరుబాటు లేకుండా విదేశీ యనాలలో తిరిగే ప్రధాన నాయకులు మనకు ఉన్నారని, దాన్ని ఖండించడానికి ప్రధానికి నోరు రావడంలేదని విమర్శించారు. చివరికి రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ ను సైతం పార్లమెంట్ సాక్షిగా అవమానించే స్థాయికి %ఎ%దిగజారారని అమిత్ షా లాంటి రాజ్యాంగ వ్యతిరేకి హోంశాఖ మంత్రిగా కొనసాగే అర్హత లేదని తెలిపారు .ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి, ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించుకోవడానికి, రాష్ట్రానికి ఉన్న హక్కులను సాధించుకోవడానికి, మనమంతా సమైక్యంగా పాటుపడాలని, ఆ సమైక్యతకు విఘాతం కలిగించే ఏ విద్వేష పూరిత భావోద్యేగాలను మన దరి చేరనివ్వవద్దు అని కోరారు. తెలుగు జాతి మనది - నిండుగా వెలుగు జాతి మనది అని మనలో ప్రతి ఒక్కరు గర్వపడేలా నడుద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, సాకే నాగరాజు, కసాపురం రమేష్, సురేంద్ర, సీనియర్ నాయకులు డి.శ్రీనివాసులు పట్టణ కమిటీ నాయకులు రాము నాయక్, అబ్దుల్లా, ఓబులేష్, జగదీష్, సూరి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే గొండు శంకర్

రామచంద్రాపురం వైసిపి నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలోకి




**గార :** కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యమని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో రామచంద్రాపురం పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు ఎమ్మెల్యే గొండు శంకర్ సమక్షంలో టీడీపీలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందని పల్లెలన్నీ మరలా కళకళ లాడుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ద్వితీయ శ్రేణి నాయకులకు, కార్యకర్తలకు గౌరవం లేకుండా పోయిందని మరలా కూటమి ప్రభుత్వంలో, గొండు శంకర్ నాయకత్వంలో నాయకులకు గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తోందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు వైసీపీ ప్రభుత్వం చొరవ తీసుకోలేదని, కానీ శంకర్ ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల్లోనే చెరువుల్లో పూడికలు తీయించడం, రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టి ప్రజాప్రతినిధుల గౌరవాన్ని పెంచా

## ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ. టిడిపి నాయకులు బండి సత్యనారాయణ.



**పోడూరు డిసెంబర్ 31 ప్రజాజ్యోతి న్యూస్.** సామాజిక పెన్షన్ల పంపిణీలో భాగంగా కేవలం పెన్షన్ల పై ఆధారపడి జీవించే వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు, డిసెంబర్ 31 వ తారీఖున ఉదయం 5 గంటల నుంచి టిడిపి నాయకులు, ఏడుపాలాల ప్రెసిడెంట్ బండి సత్యనారాయణ, పోడూరు గ్రామ సచివాలయం టు విఆర్ఓ శ్రీనివాస వర్మతో కలిసి ఇటుకల దిబ్బ, గరగలమ్మ గుడి పరిసర ప్రాంతాల్లోని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సత్యనారాయణ మాట్లాడుతూ జనవరి ఒకటో తారీఖున కొత్త సంవత్సరం రోజు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉంది అని అయితే జనవరి ఒకటో తారీకు సెలవు రోజు కావడంతో పెన్షన్ లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అద్భుతమైన ఆలోచనతో, ఆయన ఆదేశాలతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేశామని తెలిపారు. పెన్షన్లు పంపిణీ ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం వలన పెన్షన్ లబ్ధిదారులు తమ ఆరోగ్య రీత్యా మందులు తెచ్చుకోవడానికి, జీవనోపాధికి సంబంధించి నిత్యవసర వస్తువులు కూరగాయలు వంటి వాటిని కొనుగోలు చేసుకోవడంతో పాటు వారికి కావలసిన ఇతర అవసరాలు కూడా తీర్చుకోగలుగుతున్నారని బండి సత్యనారాయణ అన్నారు. అంత మాత్రమే కాకుండా పెన్షన్లను పంపిణీ చేసే సమయంలో పెన్షన్ లబ్ధిదారులు మాట్లాడుతూ ఒక రోజు ముందుగానే పెన్షన్లు తీసుకోవడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అంటుంటే కూటమి ప్రభుత్వానికి చెందిన తెలుగుదేశం నాయకుడిగా తనకి ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. అలాగే వీఆర్వో శ్రీనివాస్ వర్మ సౌమ్యులని పెన్షన్ల పంపిణీ చేసే సమయంలో ఆయన విసుకు చెందక ఉదయం ఐదు గంటల నుంచి ఎంతో హుషారుగా పెన్షన్లను పంపిణీ చేయడానికి సహకరించారని అందుకు శ్రీనివాస్ వర్మకి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## రాయదుర్గం పట్టణంలో జనవరి 7న ఏఐవైఎఫ్ జిల్లా 20వ మహాసభలు జయప్రదం చేయండి



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ పట్టణం స్థానిక బి.టి పకిరప్ప భవనంలో ఏఐవైఎఫ్ నూతన కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.వీరభద్ర స్వామి ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీకృష్ణ ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి నందకిషోర్ అధ్యక్షుడు ఆనంద్ కుమార్ పాల్గొని మాట్లాడిన అనంతరం నూతనసమితి

లిఅధ్యక్షులు:-యశ్వంత్,

లిఉపాధ్యక్షులు: వెంకీ,అరవింద్,ప్రధాన కార్యదర్శి:-ఎన్.వేణుగోపాల్,

లిసహాయ కార్యదర్శిలు:-పునీత్ కుమార్, సాయికుమార్, భార్గవ్ కుమార్ తోపాటు14 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిలి

## పేదలకు అండగా చంద్రన్న ప్రభుత్వం



పేదలకు అండగా చంద్రన్న ప్రభుత్వం నిలుస్తుందని జిల్లా విజిలెన్స్ %డ% మోనెటరింగ్ కమిటీ మెంబర్, ఓ.వి.పేట నీటిసంఘం అధ్యక్షులు, కళింగ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షులు బి.వి.ఎస్.ఎన్.రాజు పేర్కొన్నారు. మంగళవారం బూర్జ మండలం ఓ.వి.పేట గ్రామంలో పేదలకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వితంతువులకు, వృద్ధులకు, కళాకారులకు, వికలాంగులకు ప్రతినెలా సకాలంలో సామాజిక పింఛన్లు అందించి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారికి చేదోడుగా నిలుస్తున్నారన్నారు. స్థానిక వైస్.ఎంపిపి బుడుమూరు సూర్యారావు మాట్లాడుతూ వితంతువులకు భర్త చనిపోయిన వెనువెంటనే, మరుసటి నెల నుండి పింఛను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే నన్నారు. కార్యక్రమంలో నారాయణపురం ఎడమ కాలువ తొగారం నీటిసంఘం ఉపాధ్యక్షులు బుడుమూరు శ్రీరామమూర్తి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి భర్త చనిపోయిన వితంతు పేద మహిళలకు గత ముఖ్యమంత్రి జగన్ సకాలంలో పింఛన్లు మంజూరు చేయలేదన్నారు. వారికి ఇప్పటికే పింఛన్లు మంజూరు కాలేదన్నారు. ఒక్క నెల ఏకారణం చేతనైనా పింఛను తీసుకోలేకపోతే ఆనెల పింఛను మొత్తం తిరిగి పొందే సౌకరం తిరిగి తెచ్చినందుకు ముఖ్య మంత్రి చంద్రన్నకు

## మాదాసి కురువ, మాదారి కురువల ను ఎస్సీ జాబితాలో చేర్చకండి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేల్ స్వామిదాసు డిమాండ్.




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ మండలలో ఎస్సి కానివారిని ఎస్సీలు గా చేర్చి నందున, వారిని ఎస్సీ క్యాటగిరిలో నుంచి తొలగించాలని గుంతకల్ తాసిల్దార్ రమాదేవి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాట్లాడుతూ క్యాటగిరేషన్ కోసం వార్డు, గ్రామ సచివాలయాలలో కనపరిచిన జాబితాలో ఎస్సీలు కాని వారిని ఎస్సీలుగా చేర్చడం జరిగింది. మాదాసి కురువ కులస్తులను ఎస్సీ కేటగిరేషన్లో చేర్చడం అన్యాయం మరియు నిజమైన ఎస్సీ లో ఉన్నటువంటి 59 ఉపకులాలకు మాదిగ మాల ఉపకులాలకు అన్యాయం జరుగుతుంది కావున అనంతపురం జిల్లాలో అన్ని గ్రామ ,వార్డు సచివాలయంలో కనబరిచిన జాబితాలో మాదాసి కురువ మదారి కురువలను చేర్చడం ఏమైనా చర్య భావిస్తున్నాం .మాదారి కురువ మాదాసి కురువలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందినారు. మా దారి కురువ మాదాసి కురువ కులస్తులు అంటరానితనమునకు గురికాలేదు వివక్షతకు గురి కాలేదు కేవలం రాజ్యాంగంలో వివక్షతకు గురి అయిన కులాలను మాత్రమే ఎస్సీ జాబితాలో చేర్చడం జరిగింది అనంతపురం జిల్లా నందు మాదాసి కురువ మాదారి కురువ కులస్తులు అక్రమంగా అసత్యంగా అడ్డదారిలో ఎస్సీ కుల సర్టిఫికెట్లు పొందుటకు ప్రయత్నించుచున్నారు దీనిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పూర్తిస్థాయిలో ఖండిస్తున్నాము ఎవరైనా తప్పుడు సమాచారంతో తాసిల్దార్ ఆఫీస్ కి వచ్చి మా దారి కురవలు మాదాసి కురువలు ఎస్సీ సర్టిఫికెట్లు ఎస్సీ కులస్తులుగా అడిగితే వారిపై పూర్తి సమగ్రంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గుంతకల్ మండల అధ్యక్షులు డి సుంకన్న మాదిగ, మండల ఉపాధ్యక్షులు జయరాం, మాదిగ మండల కార్యదర్శి బి నాగప్ప, మాదిగ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి మస్తాన్ , మాదిగ యువసేన నాయకులు హరీష్ ,మాదిగ రాజేష్ ,మాదిగ మహేష్, మాదిగ రాము, మాదిగ బాలు, మాదిగ శిఖామణి తదితరులు పాల్గొన్నారు

## కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ..



**పాతపట్నం డిసెంబర్31, ప్రజా జ్యోతి న్యూస్..** 2024కి వీడ్కోలు పలుకుతూ ప్రపంచం మొత్తం 2025కి స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. న్యూ ఇయర్‌పై ప్రతీ ఒక్కరికీ కొత్త ఆశ ఉంటుంది. ఏదో చేయాలనే తపన ఉంటుంది. అందరి కలలు నెరవేరాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మరికొందరు కొత్త సంవత్సరం కోసం కొన్ని తీర్మానాలు చేస్తారు. ఈ సంవత్సరం మీరు తీర్మానాలు ఏవైనా చేసి ఉంటే, మీ కోరికలు నెరవేరాలని, మీ కలలు నెరవేరాలని కోరుకుంటూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

కొత్త సంవత్సరంలో మీ అందరికీ శుభములే కలగాలని కాంక్షిస్తూ కొత్త ఏడాది మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నానుకొత్త సంవత్సరంలో సరికొత్త లక్ష్యాలతో అన్నింటిలో విజయం సాధించాలని కోరుకుంటూ.. నూతన సంవత్సరంలోకి అడుగుపెడదాం...

నూతన సంవత్సరం అంటే అందరికీ ఇష్టం.. ప్రతి సంవత్సరం సుగంధ భరితం.. ఈ సంవత్సరంలో ప్రతీ క్షణం ఆనంద భరితం కావాలని నియోజక వర్గం ప్రజలకు హ్యాపీ న్యూ ఇయర్ 2025 శుభాకాంక్షలు తెలియచేసారు.

## సేవలోనే నిజమైన శుభాకాంక్షలు.

నూతన సంవత్సరం వేడుకలకు దూరం.

మంత్రి నిమ్మల రామానాయుడు.




**పాలకొల్లు డిసెంబర్ 31 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలకు , పార్టీ శ్రేణులకు, అధికారులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఆడంబరాలకు దూరంగా , ఎవరికి ఇబ్బంది కలిగించకూడదని, విలువైన సమయాన్ని కోల్పోవడం, అనవసర ఖర్చు ఉండకూడ దన్న ఆలోచనతో ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది జనవరి 1న తాను అందుబాటులో ఉండడం లేద ని మంత్రి నిమ్మల తెలిపారు తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు కేకులు, పండ్లు, దండలు, బొకేలు వంటివి తీసుకురావద్దని , డబ్బులు దుబారా చేయవద్దని వీటికి ఖర్చుపెట్టే సొమ్మును సేవా రూపంలో దివ్యాంగులు, వృద్ధులు, ఆదరణ లేని నిరుపేదలకు అందించాలని మంత్రి నిమ్మల కోరారు. ఇటువంటి సేవా కార్యక్రమం తో నాకు నిజమైన శుభాకాంక్షలు తెలిపినట్లుగా భావిస్తానని . మంత్రి అన్నారు రాష్ట్ర, జిల్లా , నియోజకవర్గంలో ఉన్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు అనవసరపు ఖర్చులు చేయకూడదనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నూతన సంవత్సరం వేడుకలు, పుట్టినరోజులకు నేను తాను దూరంగా ఉంటున్న విషయం మీ అందరికీ తెలిసిందేనన్నారు. ప్రజా జీవితంలో మనం ఎటువంటి స్థానంలో ఉన్న పదిమందికి సేవ చేయాలని ప్రజాసేవలోనే తగిన గుర్తింపు వస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు 10 తేదీన వైకుంఠ ఏకాదశి న ఉత్తర ద్వారం ప్రవేశం

గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి :ఈ కలియుగంలో వెలసిన వైకుంఠం

సకల దేవాను దేవతలు దర్శించు మోక్షద్వారం ఉ.5:30 నుండి భక్తులకు (గడప) దర్శనం

ఈ దేవస్థానానికే భక్తులకు ఉత్తర ద్వారం ప్రవేశం ఉండడం ప్రత్యేకత




3%శ్రీ%.12.24 కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ధనుర్మాసం ఎంతో విశేషంగా పూజలో బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవలు తో పాటు భక్తులు ప్రజలు కళ్యాణాలు హోమాలు వ్రతాలు దేవస్థానం నందు జరిపించుకోవటానికి వీలు కలిగించామని అందరూ గమనించి స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుచూ మహా వైభవంగా 10.1. 25 శుక్రవార ముక్కోటి వైకుంఠ ఏకాదశి జరుగుచున్నదని భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైకుంఠంలో శ్రీమహావిష్ణువు మహాలక్ష్మి వార్లు ఈ కలియుగంలో వైకుంఠనాతలై శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వార్లు దర్శన భాగ్యం మనందరి అదృష్టం ఎన్నో జన్మల చేసిన పుణ్యం గా భావించి ఎక్కడ చూడని దేవాను దేవతలు దర్శించు రాత్రి 12 గం.నుండి ఉ 5 గం.ల వరకు సం"5 గం మాత్రమే తెరచు మోక్షద్వారం స్వామి అమ్మవారి దర్శించు మోక్ష ద్వారం భక్తులకు స్వామి అమ్మవారి దర్శనం అనంతరం ఉ.5.30.ని. నుండి ఈ (గడప )దర్శనం మహాభాగ్యం మరొక ప్రత్యేకత ఈ దేవస్థానానికి ఉత్తర ద్వారం ఉండడం భక్తులకు ప్రజలకు వైకుంఠ ఉత్తర ద్వారం ప్రవేశం దర్శనం ఉంటుందని ఇప్పటివరకు దేవస్థానం అభివృద్ధి లో భాగస్వాములు అయినవారు అన్నప్రసాద వితరణలో అన్నదాన సేవకు విరాళాలు అందించిన అందరికీ ధన్యవాదాలు ఈ దైవ పుణ్యకార్యంలో స్వామి అమ్మవారి భక్తులు అందరూ భాగస్వాములు కావాలని మనసారా ప్రార్థిస్తూ

ఆలయ ధర్మకర్త తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు తెలియజేశారు.

# గోదావరి-పెన్నా అనుసంధానం ప్రాజెక్టులు ఎవరి ప్రయోజనాల కోసం ఒ.పి.డి.ఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసులు

**గుంతకల్లు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గోదావరి-పెన్నా అనుసంధానం ప్రాజెక్టులు ఎవరి ప్రయోజనాల కోసం ఒ.పి.డి.ఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసులు అన్నారు. శ్రీనివాసులు మాట్లాడుతూ 2014లో చంద్రబాబు నాయుడు గోదావరి పెన్నా అను సంధాన పథకాన్ని ముందుకు తెచ్చారు.ఈ పథకము ద్వార గోదావరి జలాలను సోమశిలకు తరిలించి, అక్కడ నుండి రాయలసీమకు నీరు అందిస్తామని అనాడు ప్రకటించారు. 2016 సంవత్సరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గోదావరి- పెన్నా అనుసంధానంపై నివేదిక తయారీ బాధ్యత వ్యాప్కోస్ సంస్థకు అప్పగించారు. వ్యాప్కోస్ సంస్థ గోదావరి జలాలను -పెన్నానది సోమశిల వరకు తరలించడానికి 4 ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేసింది. ఇందుకు 82 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ప్రతిపాదించా రు. గోదావరి-పెన్నానదుల అనుసంధానం ఐదు దశలు నిర్మాణాల్లో 6020.15 కోట్ల రూపాయలతో మొదటి దశ పనులను గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం నకిరేకల్లులో 26 నవంబర్ 2018లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. 2019 మే నాటికి మొదటిదశ పనులు పూర్తీ చేస్తామన్నారు. కాని చెయ్యలేకపోయారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్రెడ్డి గతంలో చంద్రబాబు పరిపాలన కాలంలో వ్యాప్కోస్ సంస్థ ఇచ్చిన నివేదిక అసమగ్రంగా ఉన్నదని మరలా సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించి ఇవ్వాలని వ్యాప్కోసు అప్పచెప్పారు.తర్వాత వ్యాప్కోస్ సంస్థ పాత ప్రతిపాదనలకు కొన్ని మార్పులు,చేర్పులు చేసి నాలుగు ప్రతిపాదనలు చేసింది.ఇందులో ఒకటి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్కు గోదావరి జలాలను తరలించి తెలుగు గంగ ప్రధాన కాఉలవ ద్వారా పెన్నా పరివాహక ప్రాంతంలోని సోమశిల



కండలేరు.జలాశయాలకు తరలిస్తారు.బనకచర్ల క్రాస్ నుంచి గాలేరు-నగరి: యస్.ఆర్.బిసి ద్వారా ఆయకట్టుకు గోదావరి జలాలను అందించే పథకం. కృష్ణానదిలో ప్రతి సంవత్సరం వందల టిఎంసీల నీళ్లు సముద్రం పాలవుతున్నాయి. కృష్ణానది,మిగులు జలాలను, వరద జలాలను ఉపయోగించుకోవమటానికే హంద్రీనీవా,గాలేరు నగరి, తెలుగు గంగ,వెలిగొండ ప్రాజెక్టులు ప్రారంభించారు. అవి నిర్మాణం ఆఖరు దశకు చేరుకున్నాయి. ఆ ప్రాజెక్టుల కాలువలు పూర్తీ చేయడానికి ఖర్చు చేయకుండా, 40 ఏళ్లలో ఈ ప్రాజెక్టులకు 40వేల కోట్లు రూపాయలు మాత్రమే ఖర్చు చేసి (సగటున సంవత్సరానికి 1000 కోట్లు) నేటికి ప్రాజెక్టులు పాలకులు పూర్తీ చేయలేదు. పక్కనే ఉన్న కృష్ణానది నీళ్ల సముద్రం పాలవుతున్న వాటికి ప్రథమి ప్రాధాన్యత ఇవ్వకుండా ఎక్కడో 700కిలోమీటర్ల దూరం నుండి 80వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రాయలసీమ ప్రాజెక్టులకు గోదావరి జలాలను అందిస్తారట మంచిదే...... మొదట రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను, పూర్తీ చేయండి కృష్ణానదిలో వరదలు వచ్చే సమయంలో ఆ నీటిని వాడుకొనే విధంగా కాలువలు వెడల్పు చేసి పూర్తీ స్థాయి కాలువ నిర్మాణాలు చేపట్టండి.కృష్ణా వరదజలాల ను నింపుకొనేందుకు కొత్త రిజర్వాయర్లను నిర్మించండి. రాయలసీమకు నిఖర జలాలు కేటాయించండి. గోదావరి %-% పెన్నా అనుసంధానానికి సంబంధించి నీటి రంగ నిపుణులు శ్రీరామకృష్ణయ్య ఆధ్వర్యంలో దీర్ఘకాలం పనిచేసిన ఇంజనీరు కంభంపాటి పాపారావు గోదావరి-పెన్నా అనుసంధానానికి సంబంధించిన పథకాన్ని 2017 ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి సమర్పించారు. కంభంపాటి పాపారావు ప్రతిపాదనలో ముఖ్యమైంది పోలవరం నుండి గోదావరి జలాలను తరలించి 132 టిఎంసీలను సాగర్ కుడికాలువకు తరలించి ఆ మేరకు ఆదా అయిన 132 టిఎంసీల కృష్ణా జలాలను శ్రీ శైలం నుండి రాయలసీమకు మళ్లించవచ్చునని కంభంపాటి పాపారావు చెప్పారు.కావున కంభంపాటి పాపారావు చేసిన పథకాన్ని అమలు చేసి గోదావరి జలాలను 132 టిఎంసీలను సాగర్ కుడికాలువలోకి తరలించి ఆదా అయిన 132 టిఎంసీల నీటిని శ్రీశైలం ద్వారా కృష్ణా జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు నిఖర జలాలను కేటాయించాలి. పట్టిసీమ ద్వారా ఆదా అయిన గోదావరి జలాల బదులు శ్రీశైలం రిజర్వాయర్ ద్వారా కృష్ణా జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు నిఖర జలాలు కేటాయించాలని ఆయన అన్నారు.

# ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్కరణ సభ

**గుంతకల్లు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి (ఎస్ కే పి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అటానమస్) నందు మంగళవారం భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ సంస్మరణ సభ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .ఏ.లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థు లు హాజరై మన్మోహన్ సింగ్ కి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశానికి 14వ ప్రధానిగా పనిచేశారని, ఆయన దేశానికి చేసిన సేవలు ఆర్థిక రంగంలో దేశాన్ని బలపరచడం ద్వారా గుర్తింపు పొందాయని, ముఖ్యంగా 1991లో భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో ఆర్థిక మంత్రిగా వున్న మన్మోహన్ సింగ్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని ఆర్థిక పురోగతిలోకి నడిపించాయని కొనియాడారు.ఈ సందర్భం గా కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ సీనియర్ అధ్యాపకులు,హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ పి.జనార్ధన శాస్త్రి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల వల్ల ఒకప్పుడు భారతదేశ కంపెనీల వస్తు సేవల వినియోగం మాత్రమే మనకు అందుబాటులో ఉండేదని, కేవలం మూడు రకాల కార్లు,మూడు రకాల బైకులు,రెండు రకాల స్కూటర్ల బ్రాండ్స్ మాత్రమే దేశంలో అందుబాటులో ఉన్న పరిస్థితి ఉండేదని,ఆర్థిక సంస్కరణలలో భాగంగా మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన సరళీకృత ఆర్థిక విధానాల వల్ల వ్యాపార




రంగంలో అనవసరమైన పరిమితులు తొలగించడంతో విదేశీ కంపెనీలు భారతదేశం లో పెట్టుబడులు పెట్టే మార్గం సులభమైందని,భారత మార్కెట్లు గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్,లిబరలైజేషన్ వైపు దారితీసాయని పేర్కొన్నారు.కళాశాల చరిత్ర విభాగం విభాగాధిపతి డాక్టర్ కె.గోపి నాయక్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు భారతదేశ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో గణనీయమైన మార్పులు తీసుకొని వచ్చాయని,మన దేశ ఆర్థిక పరిస్థితికి 80 శాతం అతను చేపట్టిన ఆర్థిక సంస్కరణలే కారణమని ,మన జిడిపి వృద్ధిరేటులో అతని పాత్ర వెలకట్టలేనిదని కొనియాడా రు.ఆయన హయాంలో ఆర్థిక సంస్కరణ వ్యవస్థ వేగంగా పెరిగిందని, కరోనా మహమ్మారితో ప్రపంచ దేశాలు ఆర్థికంగా కుదేలవుతున్నా భారతదేశం ఆకలి కేకలు లేకుండా నిలదొక్కు కుందంటే అది మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాల ఫలితమేనని పేర్కొన్నారు.

# వైసీపీ కార్యకర్తలపై దాడి చేసిన టిడిపి వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని

**డి.ఎస్.పి కి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్సీ శివరామరెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాది లింగేశ్వర బాబు**


**గుంతకల్లు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గుంతకల్లు మండలంలోని చింతలాంపల్లి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పై తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తులు వేట కొడివెండ్లుతో దాడి చేసి తీవ్రంగా గాయాలపాలై చికిత్స పొందుతున్న కురువ మల్లికార్జున,కురువ కదిరప్ప , కురువ వన్నూరుస్వామి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని గుంతకల్లు డిఎస్పి కి తెలియజేస్తూ దాడికి పాల్పడిన తెలుగుదేశం పార్టీ కి చెందిన వారిపై వెంటనే చర్య తీసుకుని వారిపై కేసు నమోదు చేస్తూ అరెస్ట్ చేయాలని ఎమ్మెల్సీ వై. శివరాం రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు), వైస్సార్సీపీ యువ నాయకు లు మంజునాథ్ రెడ్డి డి.ఎస్.పి కి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వింగ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు బి.సుంకప్ప, వైస్సార్సీపీ వార్డ్ కౌన్సిల్లోర్స్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు ఎస్వీఆర్ మోహన్,



నక్క భీమిలింగప్ప, వైస్సార్సీపీ పట్టణ ఎస్సీ ఎస్టీ నాయకులు,వైస్సార్సీపీ మైనారిటీ నాయకులు, మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొరసవాడ గ్రామంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే..





**పాతపట్నం డిసెంబర్31, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండలం కొరసవాడ,చిన్నలోగిడి గ్రామాల్లో,మెలియాపుట్టి మండలం జాడుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కొరసవాడ గ్రామంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరించారు అలాగే రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని పింఛన్ పెంచి ఒకటో తారీకు సెలవు దినాలు అయితే ముందు రోజే పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క చంద్రబాబు నాయుడు కే చెందుతుందని ఎమ్మెల్యే కొనియాడారు కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు మంచు కృష్ణారావు, మడ్డు రామారావు పాతపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పైల బాబ్జీ టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ నిదులతో శాశ్వత వనరుల సృష్టి





శ్రీకాకుళం: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిదులతో గ్రామాల్లో శాశ్వత వనరులను సృష్టించడం జరుగుతుందనీ జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి సుధాకర్ రావు అన్నారు. మంగళవారం రూరల్ మండలంలోని కుందువానిపేట గ్రామంలో జరుగుతున్న సిమెంట్ రహదారి పనులతో పాటు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, గోశాల పనులను పిడి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో పాడి పశువులు పెంపకాన్ని ప్రోత్సహించే విధంగా గోశాలను 100% ఉచితంగా నిర్మించి ఇస్తున్నామన్నారు. ప్రతి గ్రామమును సిమెంట్ రహదారుల నిర్మాణంతోపాటు మరుగు కరువుల నిర్మాణాన్ని కూడా చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త నుండి సంపదను తయారి కూడా ఏర్పాటు చేస్తున్నామని వీటివలన గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు పంచాయతీలకు అదనపు ఆదాయం సమ కోరుతుందని అన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది నైపుణ్యాతనం ప్రదర్శించాలని కోరిన ఆయన నిర్లక్ష్యం వహించినట్లయితే తక్షణ చర్యలకు వెనుకాడబోనన్నారు. మండలాలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు పరితనాలను కల్పించడంతోపాటు ప్రారంభించిన పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.

## బ్రెడ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన యువతకు ప్రభుత్వ పథకాల పై శిక్షణ.




**పాతపట్నం డిసెంబర్31, ప్రజా జ్యోతి న్యూస్..** బ్రేడ్స్ ఆధ్వర్యంలో గిరిజన యువతకు రెండు రోజుల పాటు బ్రేడ్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో అజీమ్ ప్రేమాజి ఫౌండేషన్ సహాయం తో ప్రభుత్వ పథకాలు, అవసరం అయినా డాకుమెంట్స్, డిజిటలైజేషన్, లీడర్షిప్, ఆర్ఓఆర్ పట్టాలు, పెస యాక్ట్ మొదలగు అంశాలు మీద గిరిజన యువతకు శిక్షణ ఇవ్వటం జరిగిందని బ్రేడ్స్ ఏపీఫ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జే.వి.రమణ చెప్పారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ లు గా అరకు ఏరియా నుండి నేచర్ అనే సంస్థ నుండి వికాస్, ప్రసాద్ అదేవిదంగా ఐటీడీఏ పార్వతీపురం నుండి కళ్యాణ్ రామ్, లోకేష్ లు యూత్ కు శిక్షణ ఇవ్వటం జరిగింది ముఖ్యంగా యూత్ వారి గ్రామం లో ఎలిజిబుల్ అయి పథకం రాని వాళ్ళను గుర్తిచ్చి వాళ్లకు పథకం అందేలా చూడటం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం అందులో యూత్ భాగస్వామ్యమై వాళ్ళు స్వయంగా సమస్యలు సాదించాలని రమణ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బ్రేడ్స్ ప్రెసిడెంట్ వి.సాంభ మూర్తి, ప్రాజెక్ట్ డైరెక్టర్ కోదండ పాణి, వివిధ గ్రామం ల నుండి 42 యూత్,సిబ్బంది పాల్గొన్నారు..

## జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..



**కొత్తూరు డిసెంబర్31, ప్రజా జ్యోతి న్యూస్** నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ పిలుపు మేరకు ఎమ్మెల్యే సూచనల మేరకు లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు నాయకత్వం లో ఈరోజు కొత్తూరులోని టీడీపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు గోగుల చిట్టిబాబు టిడిపి నాయకులు శమ్మాన ఉదయ్ కుమార్, లోతుగెడ్డ వెంకటరమణ సమక్షంలో నిర్వహించారు. టీడీపి సభ్యత్వం అనేది పేదలకు భీమతో ధీమా కల్పిస్తుందని టిడిపి సభ్యత్వం పేదలకు ఆర్థిక భరోసా అని గోగుల చిట్టిబాబు తెలిపారు..

## ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు

– వైఎస్సార్సీపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు



**పొందూరు , డిసెంబర్ 31:** నూతన సంవత్సరం 2025 లోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,ఎంపి విజయసాయి రెడ్డికి, ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ కు,ఎమ్మెల్సీ, వైసిపి బీసీ సాధికారత ఫోరం చైర్మెన్ రమేష్ యాదవ్ కు , మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కు, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ , పేరాడ తిలక్ తో పాటు వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర నాయకులకు,శ్రీకాకుళం జిల్లా ప్రజలకు, అధికార యంత్రాంగానికి ,వైసిపి నాయకులకు , కార్యకర్తలకు,అభిమానులకు వైఎస్సార్సీపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న 2025 లో ప్రతీ ఇంటింటా ఆనందం , ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని, నూతన సంవత్సరం ప్రజలందరి జీవితంలో సరికొత్త మార్పులను తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైసిపి అధినేత , మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. నేను విన్నాను నేను చూసాను అంటూ ప్రజలందరికీ తాను ఉన్నా అనే భరోసా కల్పించి పేద ప్రజలకు అండగా జగన్ ఉన్నారనే ధైర్యంతో పరిపాలన అందించారన్నారు. కానీ నేడు మోసపూరిత హామీలతో అధికారం దక్కించుకున్న కూటమి ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలే మిగిలాయన్నారు. చంద్రబాబు నాయుడు పెత్తందారీ వ్యవస్థను ప్రోతహించకుండా ఈ నూతన సంవత్సరం నుండి పేద ప్రజలకు అండగా నిలవాలని కోరారు. మళ్ళీ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, ఆయనను రానున్న 2029 లో గెలిపించుకుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పేర్కొన్నారు.

## ప్రజలకు, వైసిపి నాయకులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

– వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్



**పొందూరు , డిసెంబర్ 31 :** నూతన సంవత్సరం 2025 సందర్భంగా వైసిపి అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,ఎంపి విజయసాయి రెడ్డికి , మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కు , జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కు , పేరాడ తిలక్ తో పాటు వైసిపి నాయకులకు , కార్యకర్తలకు, మండల ప్రజానికానికి , అధికార యంత్రాంగానికి వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖసంతోషాలతో ముందుకు సాగాలని ఆకాక్షించారు. సరికొత్త ఆలోచనలతో , నూతన అవకాశాలతో ప్రతీ ఒక్క విషయంలో విజయం సాధించాలని కోరారు.

## పాతపట్నం శాసనసభ్యుల కు మెలియాపుట్టి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎక్స్ ఎంపీపీ:" సలాన"



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి డిసెంబర్ 31:** పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు కి, మెలియాపుట్టి మండల ప్రజలకు, మాజీ ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచులకు, మాజీ జెడ్పిటిసి లకు, వైస్ ఎంపీపీ లకు, నీటిపారుదల అధ్యక్షులకు, అధికారులకు, అనధికారులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సలాన మోహనరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఉన్న ప్రజలందరికీఅష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో కోరిన కోరికలు నెరవేరాలని... ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. నూతన సంవత్సరముతో సరికొత్త లక్ష్యాలతో అన్నింటిలో విజయం సాధించాలని కోరుకుంటూ నూతన సంవత్సరం లోకి అడుగుపెడదామన్నారు. రైతులకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు ఈ సంవత్సరం ఆనంద భరితం కావాలని భగవంతుని ప్రార్థించారు.

## పాతపట్నం నియోజక వర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..బిజెపి సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు..



**పాతపట్నం డిసెంబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ 5 మండలాల ప్రజలకు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజక వర్గంలో ఉన్న ప్రజలందరు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలసి ఆనందమైన జీవనం గడపాలని భగవంతుని ప్రార్థించారు. నూతన సంవత్సరముతో సరికొత్త లక్ష్యాలతో అన్నింట విజయ కేతనం ఎగురవేయాలని కార్మికులు,కర్షకులురైతులు వ్యాపారస్తులు ఉద్యోగస్తులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియచేసారు

## మాదాసి కురువ మాదారి కురువ కులస్తులను ఎస్సీ జాబితాలో లేని వారిని చూపడం ఎస్సీల అభివృద్ధికి ప్రమాదకరం

ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్






**గుంతకల్లు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో భాగంగా గత 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు వర్గీకరణ అనుకూలమైన తీర్పు వచ్చిన తర్వాత తెలుగు రాష్ట్రాలలో వర్గీకరణ కొరకై వన్ మెన్ కమిషన్ పర్యటిస్తున్న సందర్భంగా గ్రామ సచివాలయాలలో దళిత జనాభా రికార్డుల పరిశీలన లో భాగంగా రెండు రోజులుగా గుంతకల్ మండలం పట్టణ సచివాలయాలలో ఎమ్మార్పీఎస్ నాయకత్వం బృందం పరిశీలించడం జరిగింది. ఇందులో ఎస్సీ జనాభా కానీ మాదాసి కురువ. మాదరి కురువ కులస్తులను కూడా షెడ్యూల్ కులాల జనాభాల చూపడం జరిగింది. ఇది నిజమైన దళితుల్లాగా అభివృద్ధికి ప్రమాదకరం కావున జరిగిన తప్పును తక్షణమే సరీ చేసి. ఎస్సీ కులస్తుల కానీ వారిని ఎస్సీ జనాభా నుంచి తొలగించి.. ఒకప్పుడు ఎస్సీ సమూహంలో ఉన్న బుడగ జంగాల వారిని చేర్చాలని. జనవరి నెలలో అనంతపురం జిల్లాలో రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు.పర్యటిస్తున్న వన్ మెన్ కమిషన్. కమిషనర్ రాజీవ మిస్రా పర్యటిస్తున్న సందర్భంగా మండల కేంద్రం నుంచి వర్గీకరణ అనుకూలంగా నివేదికలు పంపాలని గుంతకల్ తాసిల్దార్ ని ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ, టి లక్ష్మినారాయణ మాదిగ విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

– ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

– ఎమ్మెల్యే కూన రవికుమార్



**పొందూరు , డిసెంబర్ 31,ప్రజా జ్యోతి న్యూస్ :** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు సరైన పరిష్కారం లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం బురిడి కంచరాం గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సమస్యల కొరకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి వహించిందన్నారు. ప్రస్తుతం నవంబర్ నెలలో మృతి చెందిన ఫించన్ దారుల భార్యలకు డిసెంబర్ లోనే ఫించన్లు అందించడం జరిగిందన్నారు. త్వరలో నవంబర్ నెలకు ముందు మృతి చెందినఫించన్ దారుల భార్యలకు ఫించన్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,వండాన మురళీ ,ఇంచార్జి తహసీల్దార్ వెంకటేష్ ,టిడిపి నాయకులు , కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు

## భూ యజమానులకు భూ రక్షణ చట్టం తెచ్చింది కూటమి ప్రభుత్వం...మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని..



**పోడూరు డిసెంబర్ 31 ప్రజాజ్యోతి** న్యూస్.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి భూ యజమానులకు రక్షణ చట్టాన్ని తెచ్చింది కూటమి ప్రభుత్వం అని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం పెనుమంత్ర మండలం మల్లిపూడి, %ూ% ఇల్లింద్రపర్రు లో రెవెన్యూ సదస్సులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సమస్యలేవేదికగా పరిష్కరించే ప్రభుత్వమని అన్నారు. గత ప్రభుత్వం భూ హక్కు చట్టాన్ని వాడుకుని రైతాంగానికి భూమిపై హక్కు లేకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. భూహక్కుదారులకు భూ రక్షణ చట్టాన్ని తెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు మంచి ప్రభుత్వంగా ప్రజలు మనల్ని పొందే విధంగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలని కోరారు.రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ఫిర్యాదులను 60 రోజుల్లో పరిష్కరించి లిఖితపూర్వకంగా భూ హక్కుదారునికి రెవెన్యూ శాఖ పరిష్కరించి రైతులకు ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి సర్పంచ్ దొంగ మహాలక్ష్మి ఎంపీటీసీ దండు లక్ష్మి , నీటి సంఘం అధ్యక్షులు వెలగల బులిరామిరెడ్డి,మాజీ ఏ ఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ, కాసాని ప్రసాద్,దండు నాగరాజు గుడిమెట్ల సుందర రామిరెడ్డి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి దండు రామరాజు కడలి సూర్యనారాయణ మండల తాసిల్దార్ వై రవికుమార్, ఏవో జోషులా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కొత్తూరు మండలంలో నలుగురు విద్యారులు ఎంపిక

వైజ్ఞానిక ప్రదర్శనతో విద్యార్థుల మేధస్సుకు పదును – ఎంఈఓ శ్రీనివాసరావు..



**కొత్తూరు డిసెంబర్31, ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరు మండలంలోని వసప కేజీబీవీ పాఠశాలలో సోమవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా స్థాయిలో నిర్వహించనున్న వైజ్ఞానిక ప్రదర్శనకు మండలంలోని పలు పాఠశాలలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. సోమవారం జరిగిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం కేజీబీవీ వసప పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్నీ ఉన్నత, ప్రాధమికొన్నత పాఠశాలల నుండి సైన్స్ ప్రాజెక్ట్స్ తో విద్యార్థులు హాజరయ్యారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో వ్యక్తిగత విభాగం లో పాత పొన్నుటూరు పాఠశాల కి చెందిన పి హరిణి, గ్రూప్ విభాగంలో కేజీబీవీ కి చెందిన టి లిఖిత, ఎల్.గీతిక లు ఎంపిక కాగా,ఉపాధ్యాయు విభాగంలో నివగాం ఉన్నత పాఠశాల నుండి బి.సోమేశ్వర రావు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల మేధస్సు కి పదును పెట్టేవిదంగా ఉంటాయని అన్నారు.

## మెలియాపుట్టి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మెలియాపుట్టి ప్రజా జ్యోతి డిసెంబర్ 31:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ మెలియాపుట్టి మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి నంబాల వెంకటరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఉన్న ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో కోరిన కోరికలు నెరవేరాలని అందరు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. నూతన సంవత్సరముతో సరికొత్త లక్ష్యాలతో అన్నింటిలో విజయం సాధించాలని కోరుకుంటూ నూతన సంవత్సరం లోకి అడుగుపెడదామన్నారు. రైతులకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు ఈ సంవత్సరం ఆనంద భరితం కావాలని భగవంతుని ప్రార్థించారు.

## యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థలు ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు



**గుంతకల్లు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ లో మంగళవారం ముందస్తుగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.సంస్థ డైరెక్టర్ టి.జయన్న విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత సంవత్సరం చేదు జ్ఞాపకాలు ను వదిలేసి నూతన సంవత్సర కొత్త ఆలోచనలు కొత్త ఆశయాలు తో ముందుకు వెళ్ళాలని సూచించారు.అనంతరం డిగ్రీ విద్యార్థులు కూడా ప్రసంగిస్తూ కొత్త సంవత్సరం కొత్త అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. విద్యార్థులందరు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ముగిసిన రెండు రోజులు శిక్షణ.




**విజయవాడ,డిసెంబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్ :** సోమవారం మరియు మంగళవారం విజయవాడ– కెరీర్ వాక్ నందు బి వై ఎస్ టి , హెచ్ డి ఎఫ్ సి, బ్యాంకు పరివర్తన్ వారు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకి 2 రోజులు స్టెప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బ్యాంకింగ్, మార్కెటింగ్, సేల్స్, బ్రాండింగ్, అకౌంటింగ్, బైస్ట్ మెంటరింగ్..లాంటి అనేక అంశాల పైన 42 మందికి శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రంలో మెంటర్ వంశీ కృష్ణ, బైస్ట్ క్లస్టర్ హెడ్ అమర్, గోపాల్ కృష్ణ , మానస , ఫైనాన్స్ ఆఫీసర్ కృష్ణారావు మరియు ఫీల్డ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

# ఆలయ ప్రతిష్టను కాపాడాలి





**కంచికామాక్షి ఆలయంపై అభియోగాలు తగదు**
**గ్రీవెన్స్ లో పిర్యాదు మేరకు కంచి కామాక్షి ఆలయంలో దేవాదాయ శాఖ అధికారుల సమావేశం**
**నిజా నిజాలు తేల్చి చెప్పిన అధికారులు**
**కేవలం అభియోగమే అంటూ నిర్ధారణ**
**పాత కమిటీ యధావిధిగా కొనసాగుతుందని వెల్లడి**

**పొందూరు, డిసెంబర్ 31 :** గత 40 సంవత్సరాలుగా ఆలయ అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్న కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులపై తప్పుడు అభియోగాలు చేస్తూ ఆలయ అభివృద్ధికి అడ్డు పడొద్దని స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ తెలిపారు. ఇటీవల గ్రీవెన్స్ లో కంచి కామాక్షి ఆలయ ఆర్థిక లావాదేవీలు , ఆభరణాలు దుర్వినియోగం చేస్తున్నారని గరుగరాజు చేసిన పిర్యాదు మేరకు పొందూరు మండల కేంద్రంలో కంచి కామాక్షి ఏకాంబరేశ్వరుల ఆలయ ప్రాంగణంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ,ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు , అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ దేవాదాయ ధర్మ శాఖ అధికారులతో , శ్రీ కంచి కామాక్షి ఆలయ కమిటీ , ఇతర సభ్యులతో మంగళవారం నాడు సమావేశం నిర్వహించారు.వీరితో పాటు మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు , మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారుల సమక్షంలో



ఆలయానికి సంబంధించిన ఆదాయ వ్యయాల రికార్డులను పరిశీలించారు. ఆలయానికి సంబంధించి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను , చేస్తున్న ఖర్చును , వస్తున్న ఆదాయాన్ని సభ్యులు వివరించారు. దీంతో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన దేవాదాయ శాఖ అధికారులు , గ్రామ పెద్దలు ఎటువంటి అవకతవతలు జరగలేదని నిర్దారణ చేశారు. ఇది కేవలం అభియోగం మాత్రమేనని తేల్చిచెప్పారు. ఈ మేరకు సమావేశంలో భాగంగా కంచి కామాక్షి ఆలయాన్ని దేవాదాయ శాఖ లో విలీనం చేయడం కోసం సభ్యుల సమ్మతిని కోరగా విలీనం చేయవద్దని మెజారిటీ సభ్యులు తమ నిర్ణయాన్ని తెలిపారు. దీంతో ఆలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయడం లేదని స్పష్టం చేశారు. ఈ నివేదికను ఉన్నత అధికారులకు నివేదిస్తామని ఎండోమెంట్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రేగిడి లక్ష్మీ , అనకాపల్లి విజయ లక్ష్మీ మాట్లాడుతూ గతంలో కూడా ఇదే తరహాలో అభియోగాలు చేస్తే సమావేశం నిర్వహించి నిజా నిజాలు నిర్దారణ చేయడం జరిగిందన్నారు. పలుమార్లు ఈ మాదిరిగా పిర్యాదు చేయడం ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగించినట్టేనని తెలిపారు. రోజు రోజుకు అభివృద్ది చెందుతున్న ఆలయం పై ఈ విధంగా పిర్యాదులు చేయడం మానుకోవాలన్నారు. అంతర్గత విభేదాల కారణంగా భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని సూచించారు. ఆలయం దేవాదాయ శాఖ పర్యవేక్షణ లో ఉండాలి తప్ప దేవాదాయ శాఖ పరిధిలోని తీసుకోవద్దని కోరారు. ఇటువంటి ఫిర్యాదుల వద్ద పొందూరు ,జి సిగడాం మండలాల ఆలయ కమిటీ సభ్యుల మధ్య అంతర్గత విభేదాలు తలెత్తే ప్రమాదం ఉంటుందని ఆలయ అభివృద్ది కొరకు అందరూ ఐకమత్యం గా ఉండాలని కోరారు. పాత కమిటీని యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎండోమెంట్ ఈ. ఓ పొన్నాడ శ్యామల రావు , పాలకొండ డివిజన్ ఎండిమెట్ ఇన్స్పెక్టర్ రామారావు , సూపరిడెంట్ రమణి , శ్రీకాకుళం డివిజన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ బాబు ,సోంపేట ఇన్స్పెక్టర్ రమణ ,పొందూరు , జి సిగడాం మండలాల ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ లో ప్రజాసంక్షేమమే మా ధ్యేయం





**ఎమ్మెల్యే : మామిడి గోవిందరావు**

**మెలియాపుట్టి ప్రజా జ్యోతి డిసెంబర్ 31:** అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన అందించడమే మా ధ్యేయమని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. మంగళవారం నాడు మెలియాపుట్టి మండలం జాడుపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజల్లో ఆనందం కన్పిస్తోందని, ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ప్రతీ నెల 1వ తేదీన పింఛన్లను పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులు ప్రతీ నెల పండుగ చేసుకుంటున్నారని, ఒకటవ తేదీ ఆంగ్ల సంవత్సరం ప్రారంభం కావున ముందు రోజు (డిసెంబర్ 31) తేదీన పెన్షన్ పంపిణీ చేయడం గర్వకారణమని తెలిపారు. గత పాలకులు మాజీ సీఎం జగన్మోహనరెడ్డి పెన్షన్ దారులకు మోసం చేశారని ప్రతి సంవత్సరం 250 రూపాయలు పెంచుకుంటూ పోతూ..... 2000 నుంచి 3000 రూపాయలకు పెంచేరని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. నవ్యాంధ్రప్రదేశ్ చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరికి ఒకటవ తేదీనే 4000 రూపాయలు పెన్షన్లు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారని , వికలాంగులకు 6000 రూపాయలు ఇచ్చి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారికి, అవ్వా, తాతలకు ఆదుకునేది సీఎం చంద్రబాబునాయుడేనని మరోసారి రుజువైందన్నారు. రాష్ట్రంలో భర్తకు పెన్షన్ వచ్చి భర్త చనిపోయిన మరుక్షణమే భార్యకు పెన్షన్ ఇచ్చే ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమని ఈ సందర్భంగా తెలియజేశారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని ఆలోచించి రైతుకు అన్యాయం జరగకుండా ఉండాలని పండించిన ధాన్యానికి 24 గంటల్లో రైతు అకౌంట్లోకి డబ్బులు జమ చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి శరవేగంగా సాగుతోందన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం అథోగతి పాలైందని, కనీసం మౌళిక సదుపాయాలకు నోచుకోక గ్రామాల్లో సమస్యలు తిష్టవేశాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ టైంలో రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులకు భయంగా ఉండేదని, గడిచిన ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో రోడ్లు మరమ్మత్తులు చేశామని అన్నారు. గ్రామంలో సి సి రోడ్లు , డ్రైనేజీలు పనులు చేపట్టేమని గర్వంగా చెప్పారు.రాష్ట్రంలోని అన్ని రంగాల్లో పురోగతి కన్పిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో రైతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కూలీలు అందరూ ఎంతో సంతోషంగా జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి కోసం రోడ్లు, డ్రైనేజీలు లకు పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ సలాన మోహన్ రావు, బైరిసింగి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు కదంబాల సుజాత పైడిరాజు, ఎంపీడీవో నర్సింగ్ ప్రసాద్ పండా, వెలుగు ఏపిఎం త్రినాథమ్మ, సచివాలయ సిబ్బంది, పలువురు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ పై నిర్లక్ష్యం వద్దు

**హైదరాబాద్ :** నల్గొండ పార్లమెంట్ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ లపై రివ్యూ లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్ట్. ఎస్ఎల్బీసీ బ్రాహ్మణవెళ్ళాంల నాకు ప్రథమ ప్రాధాన్యం. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరు. కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రి కి చెప్పాలి. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్ఎల్బీసీ. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని అన్నారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చు. ఎస్ఎల్బీసీ. ఒక వరల్డ్ వండర్.. ఎస్ఎల్బీసీ. పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుంది. చాలా భాధ్యత తో పని చేయాల్సిన అవసరం ఉంది. మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉంది. ఎస్ఎల్బీసీకి ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి, డిప్యుటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండి. ప్రాజెక్ట్ కోసం ఎం కావాలన్నా చేసే మంత్రి ఉన్నారని అన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపైమంత్రి సీరియస్ అయ్యారు. ఎంత ఆలస్యం అయితే. అంత ఖర్చులు పెరుగుతాయి. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నాను . ఎస్ఎల్బీసీ అ పూర్తి అయితే, ఫర్



షోర్ నుంచి. నీళ్లు తీస్కోవచ్చని అన్నారు.

## పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎమ్మెల్యే: ఎంజీఆర్




మెలియాపుట్టి ప్రజా జ్యోతి డిసెంబర్ 31: శ్రీకాకుళం జిల్లా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గ ప్రజలు ఈ సంవత్సరం అనగా 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు నియోజకవర్గ ప్రజలందరూ అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో కోరిన కోరికలు నెరవేరాలని అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఈ నీలమణి దుర్గ తల్లిని వేడుకొన్నారు . నూతన సంవత్సరముతో సరికొత్త లక్ష్యాలతో అన్నింటిలో విజయం సాధించాలని కోరుకుంటూ నూతన సంవత్సరం 2025 లోకి అడుగుపెడదామన్నారు. రైతులకు వ్యవసాయంలోనూ, వ్యాపారస్తులకు వ్యాపార అభివృద్ధి లోను, ఉద్యోగస్తులకు ఉద్యోగారీత్యా ప్రమోషన్ లను ఈ సంవత్సరం ఆనంద భరితం కావాలని హ్యాపీ న్యూ ఇయర్ తెలియజేశారు.

## కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలు.

**విజయవాడ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి న్యూస్ :** విజయవాడ ఎడ్యుకేషన్, కెరీర్ వాక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు విజయవాడలో కంప్యూటర్,టాలీ నైపుణ్యంపై ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు కెరీర్ వాక్ ప్రతినిధి వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన 18 నుంచి 28 ఏళ్లలోపు వయసు గల అభ్యర్థులకు విజయవాడలో 30 రోజుల శిక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు. ట్యాలీ ప్లస్ జీఎస్టీ, స్పోకెన్ ఇంగ్లిషు, కంప్యూటర్, కమ్యూనికేషన్, లైఫ్, ఇంటర్వ్యూ స్కిల్స్‌తో పాటు వర్క్‌ప్లేస్ ఎథిక్స్‌పై అత్యుత్తమ శిక్షణ కల్పిస్తామని వివరించారు. శిక్షణానంతరం ఉద్యోగాలను చూపిస్తామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 82470 92679, 9392332749 నంబర్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన పిఆర్టియు సభ్యులు..



**పాతపట్నం డిసెంబర్ 31,ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2025 నూతన సంవత్సర పి.ఆర్.టి.యు డైరీలు, క్యాలెండర్లు,స్టిక్కర్ క్యాలెండర్లు, పాకెట్ క్యాలెండర్లను పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు చేతుల మీదుగా ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో పాతపట్నం పి.ఆర్.టి.యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మండల,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. హిరమండలం మండల అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు, మెలియాపుట్టి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం



మండలం ఖాజీపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు 31వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని మంగళవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు అధికార యంత్రంగంతో కలిసి గ్రామాలలో పట్టణాలలో వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లు అధికార యంత్రాంగం తో కలిసి పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పిట్టలవానిపాలెం బీజేపి నాయకులు రామకృష్ణ శ్రీనివాసరాజు ఖాజీపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ దండు శ్రీనివాసరాజు కృష్ణ ముర్తి మరియు తెలుగుదేశం జనసేన బీజేపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పలు ఆసుపత్రుల్లో కలెక్టర్ తనిఖీలు

**నల్గొండ :** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ సమీపంలోని ఆళ్లగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ,మిర్యాలగూడ ప్రకాష్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆళ్లగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న ఔట్ పేషెంట్లు, పి హెచ్ సి లో గత ఆరు నెలల్లో నిర్వహించిన ప్రసవాలు ,ఇన్ పేషెంట్లు ,మాత, శిశు మరణాల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆళ్లగడప పిహెచ్ సిలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండడం,ఈ ప్రాంతం లో అనేకమంది ప్రజలు వీధి కుక్కల బారిన పడటం వంటి వాటిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మోయిన్ ,డిప్యూటీ డిఎంహెచ్వో గీతా వానిల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు

# వీక్లీ ప్లాన్ అఫ్ ఏక్షన్ సమర్ధవంతంగా అమలుతో నేరాలు కట్టడి






**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ప్రజలకు సూచించారు మంగళవారం జిల్లా ఎస్పి క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్పి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వార్షిక నేర నివేదికను వివరించారు 2023 సంవత్సరంతో పోలిస్తే 2024 సంవత్సరంలో నేరాలు తగ్గించగాలిగామన్నారు. ప్రతి వారం ప్లాన్ అఫ్ ఏక్షన్ ను సమర్ధవంతంగా అమలుచేయడం వల్లే సాధ్యమైందని తెలిపారు ప్రతి వారం లాడ్జిలు, దాబాలు, రెస్టారెంట్ లు తనిఖీ నిర్వహించడం, రిసార్ట్, రెస్టారెంట్ లను సోదా చెయ్యడం, వాహన తనిఖీలు నిర్వహించి ప్రజలకు హెల్మెట్ గురించి అవగాహన కల్పించడం, పాటశాలలు, కళాశాలలో విద్యార్థులకు రోడ్డు బద్రతా నియమాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి, డ్రగ్స్ సేవిస్తే కలిగే అనర్ధాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు అదేవిదంగా ప్రజలకు పోలిస్ శాఖను చేరువ చేసేందుకు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది పోలిస్ అధికారులు వారి పరిదిలోని గ్రామాలలో ఒక రోజు బసచేసి స్థానిక ప్రజలతో సమావేశమై అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకొని స్థానికంగా వున్న వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం సేకరించి వాటిని కట్టడి చెయ్యడంలో మెరుగైన పలితాలు వస్తున్నాయన్నారు ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు వీటిలో డిజిటల్ అరెస్ట్ అను సైబర్ నేరాలు ఎక్కువ చోటు చేసుకుంటున్నాయని తెలిపారు ఆన్లైన్ ద్వార కాల్ చేసి సిబిఐ, కస్టమ్స్, ఆదాయపు పన్ను శాఖ ఇతర పలు శాఖల అధికారులమని చెప్పి మీపై కేసు నమోదు అయినది అని బెదిరించి సదరు కేసు నుండి బయట పడేయాలి అంటే డబ్బులు చెల్లించాలని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని చెప్పారు అటువంటి కాల్స్ వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని లేదా 1930 సైబర్ సెల్ నెంబర్ కు కాల్ చెయ్యాలని సూచించారు డిజిటల్ అరెస్ట్ అనేది లేదని తెలిపారు ఈ సంవత్సరంలో మొత్తం 413 ఆస్తి సంబందిత నేరాలు నివేదించబడ్డాయి, గత సంవత్సరం 2023 లో నివేదించిన 478 కేసుల తో పోల్చగా 13.5 పర్సెంట్ తగ్గుదల ఉంది. దొంగిలించబడిన ఆస్తి విలువ రూ.21,60,1875 మరియు రికవరీ చేసిన ఆస్తి విలువ రూ.18,23,9750 ఉంది, దీనికి సంబంధించి 2024 సంవత్సరంలో రికవరీ శాతం 57 పర్సెంట్ ఉంది. 975 శరీరక సంబంధించిన నేరాలు నివేదించబడ్డాయి, గత సంవత్సరం 982 కేసులతో పోల్చి చూస్తే 0.71 పర్సెంట్ తగ్గుదల జరిగినది. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ సమర్థవంతమైన చట్టాలు అమలుగా భావించవచ్చు, ఇందులో బహిరంగ మద్యం సేవనం అరికట్టడం, బైండ్ ఓవర్స్ మరియు ఇతర చర్యలపై కేసుల నమోదు చేశామని చెప్పారు మొత్తం 531 మహిళలపై జరిగిన నేరాలు నివేదించబడ్డాయి, గత సంవత్సరం 659 కేసులతో పోల్చి చూడగా 19 పర్సెంట్ తగ్గుదల కన్పడింది
సైబర్ క్రైమ్ విషయంలో 90 కేసులు నివేదించబడ్డాయి. మొత్తం 211 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు, 298 ప్రాణతకం కానీ రోడ్డు ప్రమాదాలు నివేదించబడ్డాయి గత సంవత్సరంలో 213 ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు 354 ప్రాణతకం కానీ రోడ్డు ప్రమాదాలు నివేదించబడ్డాయి, ప్రాణాంతక రోడ్డు రోడ్డు ప్రమాదాల్లో 0.93 పర్సెంట్ తగ్గుదల ప్రాణతకం కానీ రోడ్డు ప్రమాదాల్లో 15.81 పర్సెంట్ తగ్గుదల నమోదైంది. పిడిఎస్ బియ్యం గంజా కోడి పందాలు మద్యం వంటి అక్రమ రవాణా మీద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది పి.జి.ఆర్.యస్ లో మొత్తం 2040 పిటిషన్లు అందినవి వాటిలో 1782 పిటిషన్లు పరిష్కరించబడ్డాయి 258 పరిష్కరించవలసి ఉన్నాది బాపట్ల జిల్లాలో ఇటీవలి కాలంలో 817 %జజ% కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయి కార్తీక మాసం పౌర్ణమి ఉత్సవాలు సందర్భంగా సూర్యలంక బీచ్ బాపట్ల రూరల్ పరిధిలో రెండు లక్షల మంది భక్తులు పూజలు ఆచరించడానికి విచ్చేసిన సమయంలో డ్రోన్ పర్యవేక్షణ ఒక కీలక మార్పును తీసుకువచ్చింది. తక్కువ సిబ్బందిని వినియోగించుకొని ప్రజలకు ఎక్కువ రక్షణ కల్పించే విధంగా డ్రోన్లు దోహద పడ్డాయని చెప్పారు గణాంకాలను పరిశీలిస్తే గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో నేరాలు తగ్గాయి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందన్నారు దానికి ప్రత్యక్ష ఉదాహరణ కృష్ణ నది వరదల సమయంలో వరదలలో చిక్కుకున్న లంక గ్రామ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ వారితో వున్న పోలీస్ బృందం వరద ముంపు గ్రామాలలో సుమారు వారం పాటు ఉండడమే ప్రత్యక్ష నిదర్శనమని ఎస్పీ తెలిపారు %జుఅం

## గురుకుల బాలికల మధ్య నూతన సంవత్సర

# వేడుకలలో పాల్గొన్న - జిల్లా కలెక్టర్





**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనసంవత్సర వేడుకలు విద్యార్థులతో కలిసి జరుపుకోవడము చాలా ఆనందంగా ఉందని మనసుకు ఆహ్లాదకరంగా ఉందని చెప్పారు చిన్న పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడంచాలా సంతోషంగా ఉందని తెలిపారు ఆహ్లాదకరమైన సాయంత్రం మనసుకు ఉల్లాసం కలిగిస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా పిల్లలకు తెలియజేశారు.విద్య అనేది మనసులో సమాజంలో చీకటిని ప్రారదోలి కుటుంబాలను అభివృద్ధి వైపు నడిపిస్తుందని సూచించారు కుటుంబాలను ఉన్నత స్థానంలో నిలబెట్టుకో వడానికి విద్య ఎంతగానో ఉపయో గపడుతుందని విద్య ఉన్నకుటుంబాలు రాజకీయంగా ఆర్థికంగా సామాజి కంగా, అభివృద్ధి చెందుతారని తెలిపారు చదువు లేని వారు పేదరికం, అనే ఇబ్బందులు, ఇతర విషయాల్లో ప్రాధాన్యత లేకపోవడం వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ చెప్పారు విద్యార్థులు జీవితం పట్ల లక్ష్యంతో చదవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నతమైన వ్యక్తులుగా తయారు కావాలని అన్నారు చిన్నప్పటినుండి చదువు పట్ల పోటీ తత్వం అలవ ర్చుకోవాలని చెప్పారు తాను ఒక 100 కుటుంబాలు ఉన్న చిన్న గ్రామంలో పెరిగానని 8వ తరగతి నుండి కూడా ఫస్ట్ ర్యాంక్ సాధించడం తనకు అరుదైన గౌరవం ఇచ్చిందని కలెక్టర్ విద్యార్థులకు తెలియజేశారు. తాను చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలల్లో కాలేజీల్లో చదువుకున్నారని తమ మొదటి ఉద్యోగం సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రారంభించానని ఆయన చెప్పారు. పోలీస్ శాఖ ద్వారా రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నానని తెలిపారు అనంతరం 2009 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రం%శీ%లో డిప్యూటీ కలెక్టర్ గా ఫస్ట్ ర్యాంక్ సాధించానని ఆయన సందర్భంగా తెలియజేశారు. తమ గ్రామంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను నేర్పిన గురువు ఏసురత్నంను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే తల్లిదండ్రులు కూడా ప్రోత్సాహం అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. తన యొక్క జీవితాన్ని విద్యార్థులకు తెలియజేస్తే నలుగురికి ప్రేరణ కల్పిస్తే నా లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ చెప్పారు విద్యార్థులు ఒంటరిగా ఉన్నామని భావన ఉండకూడదన్నారు. విద్యార్థులు అందరికీ మేమున్నామని భరోసా ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు మీ కుటుంబాలకు ఆర్థికంగా సామాజికంగా విద్య మాత్రమే తోడ్పడు తుందని క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు చదువుకోవడం ఆడుకోవడం పాడుకోవడం ఆరోగ్యంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా ఏకాగ్రతతో చదువుకోవాలని చెప్పారు సోమరితనాన్ని వదిలిపెట్టి కుటుంబాలను తీర్చిదికోని శ్రద్ధతో చదువుకోవాలని తెలిపారు జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మరుగుదొడ్లు, త్రాగునీటికి, వసతి గృహాల మరమ్మత్తు లకు ప్రభుత్వం నుండి 3కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖమరియు గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహల అభివృద్ధి కోసంమరో 2 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వసతి గృహాల్లో ఆకతాయిలు రాకుండా ఆడపిల్లలకు రక్షణ కల్పించడానికి 88 సంక్షేమ హాస్టల్లో 565 నిఘా కెమెరా లను జిల్లా నిధులతో ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలియజేశారు. రాబోయే రోజుల్లో వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు, రగ్గులు, షూస్ జిల్లా నిధులతో పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుపోతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆయన సతీమణి నాగలక్ష్మి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల విద్యార్థుల తో కలిసి జిల్లా కలెక్టర్ దంపతులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె. సుభాషిణి, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా గురుకులబాలికల పాఠశాల ప్రిన్సిపల్ భవానీ దేవి తహసిల్దార్ షాలీమా తదితరులు పాల్గొన్నారు

## దక్షిణ ఇథియోపియాలో ఘోర రోడ్డు ప్రమాదం

**పెళ్లి బృందం వ్యాను అదుపు తప్పి వంతెన పైనుంచి నదిలో పడి 66 మంది మృతి**



**అదీస్ అబబా :** దక్షిణ ఇథియోపియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లి బృందం వ్యాను అదుపు తప్పి గెలాన్ వంతెన పైనుంచి నదిలో పడిపోవడంతో 66 మంది మృతి చెందారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. సహాయక చర్యలకు ఆలస్యం జరగడంతో ఎక్కువ మంది మరణించారని స్థానిక మీడియా వెల్లడించింది. నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కర్రల సహాయంలో బాధితులను కాపాడేందుకు స్థానికులు ప్రయత్నించారు. వివాహ వేడుక నుంచి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## పబ్‌పై పోలీసుల దాడి

**హైదరాబాద్ :** చ్చిబౌలిలోని ఓ పబ్‌లో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో మొత్తం 25 మందిని తనిఖీ చేయగా వారిలో.. 8 మందికి డ్రగ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధి మాదాపూర్‌లో ఆదివారం రాత్రి క్వాక్ పబ్‌లో టీన్యాబ్, ఎస్‌వోటీ, గచ్చిబౌలి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఎఉంఔః ఆధ్వర్యలో 22 మందితో కూడిన ప్రత్యేక బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్, ఎలక్ట్రానిక్ అండ్ ఫిజికల్ నిఘా, అలాగే డ్రగ్స్ వినియోగించే వ్యక్తులను గుర్తించడానికి శిక్షణ పొందిన స్పాటర్‌లతో ఈ ఆపరేషన్ ప్లాన్ చేసినట్లు ఎఉంఔః డైరెక్టర్ సందీప్ శాండిల్య చెప్పారు.కొండాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్వాక్ పబ్‌లో రాత్రి బెన్ భూమర్ భ్లూమ్ లైవ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు వచ్చిన వారిలో 25 మంది నుంచి పోలీసులు డ్రగ్స్ నిర్ధారణ నమూనాలు సేకరించారు. వారిలో మూత్ర శాంపిల్స్‌లో నలుగురికి, సేలైవా శాంపిల్స్‌లో మరో నలుగురికి మొత్తం 8 మందికి ఈ తనిఖీల్లో పాజిటివ్ నిర్ధారణ అయిందని పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్ అధునాతన డ్రగ్ డిటెక్షన్ కిట్‌లను పోలీసులు వినియోగించారు. మూత్రం, లాలాజల పరీక్ష కిట్‌ల ద్వారా త్వరిత గతిన ఫలితాలు రాబట్టారు. పాజిటివ్ వచ్చిన 8 మందిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే డ్రగ్స్ నిర్ధారణ అయినప్పటికీ ఈ పబ్‌లో పోలీసులకు ఎలాంటి డ్రగ్స్ లభ్యం కాలేదు. నిందితులపై ఎన్‌డీపీఎస్ 27 సెక్షన్ కింద కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేసినట్లు సందీప్ శాండిల్య తెలిపారు.నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈవెంట్‌లు, పార్టీల వద్ద ఇలాంటి కఠినమైన తనిఖీలు నిర్వహిస్తామని ఎఉంఔః హెచ్చరించింది. ఎవరైనా డ్రగ్స్ సేవించినా, అక్రమ రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ జీరో-టాలరెన్స్ పాలసీకి కట్టుబడి ఉందని, ఇక్కడ డ్రగ్స్‌కు తావు లేదని ఆయన తెలిపారు.

## దొంగతనానికి వచ్చి నిద్రపోయిన దొంగ

**హైదరాబాద్ :** దొంగతనం చేయడం కూడా ఒక ఆర్ట్ అన్న పదం ఊరికే అనలేదు. ఎందుకంటే దొంగతనం కన్నా ముందు అది ఎలా చేయాలి, ఏ టైప్ టెక్నిక్స్ వాడాలి, ఎలా ఎస్కేప్ కావాలి అని పక్కా ప్రణాళిక చేయాలి. ఎంత ప్లాన్ చేసిన కొన్నిసార్లు అది తిప్పికొట్టొచ్చు. కానీ కొన్ని విచిత్రమైన సంఘటనలు జరుగుతూంటాయి ఒక్కోసారి. కొందరు దొంగతనం చేసి, అక్కడే పడుకోవడం లాంటి ఘటనలు ఇప్పటికే చూసి ఉంటాం. అదే తరహాలో మద్యం దుకాణంలో దొంగతనానికి వచ్చిన ఓ దొంగ.. ఫుల్లుగా తాగి అక్కడే పడుకున్నాడు. ఎందుకు వచ్చాడో, ఏం చేస్తున్నాడో తెలియక మత్తులో అక్కడే నిద్రపోయాడు. ఈ ఘటన తెలంగాణలోని మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. నార్సింగిలోని కనకదుర్గ వైన్స్ లో జరిగిన ఈ విచిత్రమైన సంఘటనలో ఓ యువకుడు దొంగతనానికి వచ్చి కౌంటర్లో ఉన్న నగదు, వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం బాటిళ్లను ఓ సంచిలో మూట కట్టుకున్నాడు. ఆ తర్వాత షాపులో ఉన్న అన్ని మందు బాటిళ్లను చూసి తాగకుండా ఉండలేకపోయాడు. వెంటనే తాను సర్దుకున్న మూట పక్కన పెట్టి.. తాగి, మత్తులో అక్కడే నిద్రపోయాడు. అలా ఆ రాత్రంతా లిక్కర్ షాపులోనే గడిపేశాడు ఆ దొంగ. ఈ నెల 29 రాత్రి 10 గంటలకు వైన్స్ షాప్ మూసివేసిన నిర్వాహకులు, తిరిగి ఈ నెల 30న ఉదయం తెరవగా అందులో ఇతర రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి నిద్రపోయి ఉన్నాడు. మరుసటి రోజు ఉదయం వైన్ షాపు తెరిచి చూడగా ఆ దొంగ నిద్రపోతూ కనిపించాడు. పక్కనే పెద్ద సంచిలో మందు బాటిళ్లు, డబ్బులు చూసి నిర్వాహకులు షాక్ అయ్యారు. అదే సమయంలో పైన కప్పు ధ్వంసమై ఉండటం కనిపించటంతో.. దొంగతనానికి వచ్చాడని నిర్ధారించుకున్నారు. దీంతో వైన్ షాప్ నిర్వాహకులు రామాయంపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని దొంగను మందలించి, అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వైన్స్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు దొంగపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై స్పందించిన వైన్స్ షాప్ యజమాని పర్ష గౌడ్.. తాము ఆదివారం రాత్రి వైన్స్ మూసివేసి ఇంటికి వెళ్లామని చెప్పారు. మరుసటి రోజు దుకాణం ఓపెన్ చేసి చూసేసరికి ఓ వ్యక్తి నిద్రపోతూ కనిపించాడన్నారన్నారు. ఆ తర్వాత అసలు విషయం గ్రహించి.. వచ్చింది దొంగ అని, మందు తాగి ఆ మత్తులో పడుకుని ఉన్నాడని తెలుసుకున్నామన్నారు. షాప్లోని సీసీ కెమెరాలు, హార్డ్ డిస్కు, డబ్బు, మద్యం సీసాలను సంచిలో మూట కట్టుకున్నాడని చెప్పారు. ఆ తర్వాత మందు తాగి, స్పృహ కోల్పోయాడని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో గ్లాసులు గల..గల

**హైదరాబాద్ :** కొత్త ఏడాది వచ్చింది...అందులోనూ డిసెంబర్ 31 రానే వచ్చింది. ఇంకేముంది ఆ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే సరుకు చేరాల్సిన చోటుకి చేరాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకేనేమో ఏ షాపు వద్ద చూసినా క్యూ కనిపిస్తోంది. ఇంత చెప్పాక షాపుల గురించి ప్రత్యేకంగా చెప్పాలా అదేనండీ వైన్స్ షాపులు. కొత్త ఏడాదికి ఓ వైపు ఏర్పాట్లు, మరోవైపు సంబరాలకు సన్నాహాలు సాగుతున్నాయిన్యూ ఇయర్ వచ్చిందటే చాలు.. గ్లాసుల గలగల ఉండాల్సిందే. మద్యం ప్రియుల జోష్ మామూలుగా ఉండదు. అందుకే నిన్నటి నుండి మద్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ఏ వైన్స్ షాప్ చూసినా నిండు కళను సంతరించుకుంది. డిసెంబర్ 31 రాత్రి చేసే హంగామా కాసింత చుక్క పడాల్సిందే అంటున్నారు మద్యం ప్రియులు. వైన్స్ షాపుల వద్దకే కాకుండా, రిటైల్ కొనుగోళ్లు కూడా జోరుగా సాగుతున్నాయి. ఏపీ, తెలంగాణలో మద్యం కొనుగోళ్లు ఊపందుకోగా, వ్యాపారస్తులలో కూడా జోష్ పెరిగిందట. ఎక్సైజ్ శాఖ కూడా ముందుగానే, మద్యం స్టాక్ ను కూడా షాపులకు తరలించడంతో మద్యానికి కొరత లేదని చెప్పవచ్చు. తెలంగాణలో బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు సాగుతుండగా, నిన్న ఒక్కరోజే రిటైల్ గా షాపు యజమానులు కొనుగోళ్లు చేశారు. నిన్న ఒక్కరోజే మద్యం కొనుగోళ్లతో రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారుల అంచనా. అందులో 3లక్షల 82 వేల 265 కేసుల లిక్కర్, 3లక్షల 96 వేల 114 కేసుల బీర్ల కొనుగోళ్లు సాగాయట.డిసెంబర్ 1 నుండి 30 వరకు అబ్కారీ శాఖకు భారీగా 3523కోట్ల 16 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు. ఇక ఏపీలో అయితే సరుకు రావడం ఖాళీ కావడం ఇదేతంతు సాగుతుందట. అసలే బ్రాండ్ మద్యం సీసాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురాగా, మద్యం ప్రియుల జోష్ అంతా ఇంతా కాదట. రూ. 99 లకే క్వార్టర్ బాటిల్స్ విక్రయాలను తలదన్నేలా, బీర్ల కొనుగోళ్లు ఊపందుకున్నాయట. డిసెంబర్ 31 రాత్రికి కోట్లల్లో మద్యం వ్యాపారం జరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్తులు తెలుపుతున్నారు.

# చూడడానికి చిన్న కాయ అయినా.. పోషకాలలో మాత్రం మిన్న..!



సీజన్ లతో సంబంధం లేకుండా ప్రతి సీజన్‌లోనూ దొరికే కూరగాయల్లో దొండకాయ ఒకటి.దొండకాయను రకరకాల కూరలు ఉపయోగిస్తుంటారు.కానీ కొందరు మాత్రం దొండకాయను తినడానికి అస్సలు ఇష్టపడరు.కానీ దొండకాయలని సుగుణాలు తెలిస్తే అసలు అలా చేయలేరు.ఎందుకంటే మరెన్నో అనారోగ్య సమస్యలను సైతం దూరం చేస్తుంది.అస్సలు దొండకాయ తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చో ఇప్పుడు మనము తెలుసుకుందాం పదండీ..ఈ మధ్యకాలంలో ప్రతి పదిమందిలోనూ ఆరు మంది డయాబెటిస్తో బాధపడుతూ ఉన్నారు అలాంటి వారు దొండకాయ తింటే చాలా మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.ఎందుకంటే,రక్తంలోని గ్లూకోజ్ లెవెల్స్ ని తగ్గించడంలో దొండకాయ అద్భుతంగా పనిచేస్తుంది.వీరు వారానికి రెండు సార్లనా దొండకాయను వారి ఆహారంలో చేసుకోవడం ఉత్తమం.ఇలా తరచూ దొండకాయలు తీసుకోవడం వల్ల ఇందులో అధికంగా ఉన్న క్యాల్షియమ్, మెగ్నీషియమ్ వంటి పోషకాలు పుష్కళంగా అంది,ఎముకలు, దంతాలు దృఢంగా మారతాయి. మరియు ఇందులో ఉన్న ఆంటీ బ్యాక్టీరియాల్ గుణాలు, విటమిన్ సి మన శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచుతాయి.ఎందుకంటే మనం శరీరంలో రోగనిరోధక శక్తి ఉంటేనే కరోనా వైరస్ మరియు మామూలు సీజనల్ రోగాలకు దూరంగా ఉండవచ్చు.ఈ కాయలను ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది.కావున దొండకాయను తరుచూ తీసుకోవడంతో జీర్ణ సమస్యలు నయం అవ్వడంతో పాటు, మలబద్ధకం ,గ్యాస్, అజీర్తి వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం కలుగుతుంది.ఇందులో ఉండే అధిక పొటాషియం వల్ల రక్త ప్రసరణ సక్రమంగా జరిగి,గుండె ఆరోగ్యం మెరుగ్గా తయారవుతుంది.బరువు తగ్గాలనుకునే వారు ఇది మంచి ఆహారమని చెప్పవచ్చు.అదికాక శరీరంలో ఉన్న చెడు కొవ్వు కరుగుతుంది.

# రాత్రిపూట డిన్నర్ మానేస్తున్నారా..



ఈ మధ్యకాలంలో బిజీ లైఫ్ స్టైల్ లేదా ఇతర సమస్యల వల్ల బరువు పెరగడం లేదా ఊబకాయం బారిన ఎక్కువగా పడుతున్నారు. అధిక బరువు పెరగడం వల్ల మన శరీరం వ్యాధులకు నిలయంగా మారుతుంది. ఊబకాయం కారణంగా మధుమేహం, హైబీపీ, కొలెస్ట్రాల్ వంటి అనేక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కొంతమంది ఊబకాయాన్ని సాధారణ సమస్యగా భావిస్తారు. మరికొంతమంది మాత్రం ఈ సమస్య నుంచి బయటపడేందుకు చూస్తుంటారు. దానికోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. కొన్ని ప్రయత్నాలతో బరువు తగ్గినా భవిష్యత్తులో వారికి సమస్యగా మారుతుంది. అలాంటి ప్రయత్నాల్లో రాత్రి పూట భోజనం చేయకపోవడం కూడా ఒకటి. బరువు తగ్గాలనుకునే వారు రాత్రి భోజనం మానేస్తారు. దీని కారణంగా శరీరంలో పోషకాల లోపం ఉంటుంది. రాత్రిపూట భోజనం మానేయడం వలన అనేక సమస్యలు ఎదురవుతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఆ సమస్యలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.ప్రజలు రాత్రిపూట ఆహారం తీసుకోకపోవడం ఆరోగ్యానికి మంచిదని భావించినా దాని వల్ల అనేక నష్టాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు డైటీషియన్లు. అధిక బరువుతో బాధపడుతున్నవారు కొన్ని నెలల పాటు రాత్రి భోజనం చేయకుండా ఉంటే చాలని, సంవత్సరాల తరబడి దీనిని అనుసరించాల్సిన అవసరం లేదంటున్నారు. ఎక్కువ కాలం రాత్రిపూట ఆహారం మానేయడం వల్ల శరీరంలో పోషకాల లోపం కూడా ఏర్పడుతుంది. కొంత మంది మధ్యాహ్న భోజనంలో భారీగా తింటుంటారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కార్బోహైడ్రేట్ల సంఖ్య పెరుగుతుంది. అలా కాకుండా కొంచం కొంచంగా ఎక్కువ సార్లు తింటే క్యాలరీల కౌంట్‌ను బ్యాలెన్స్ చేయగలుగుతారని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువగా కేలరీలు తీసుకోవడం తగ్గించి ప్రొటీన్లు, పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని నిత్యం తీసుకోవాలని చెబుతున్నారు.

# ఏ వైపు తిరిగి పడుకోవడం మంచిది




నిద్ర ఆరోగ్యానికి చాలా మంచిది. మానవ శరీరంలో నిద్ర అనేది కీలక పాత్ర పోషిస్తుంది. ఒక వ్యక్తి తప్పనిసరిగా ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్రపోవాలి అంటారు వైద్యులు.అయితే కొంత మంది తమ వర్క్ బిజీ లైఫ్‌లో సరిగా నిద్రపోవడం లేదు. మరికొంత మంది మానసికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం వలన నిద్రపోవడం లేదు. ఇంకొంత మంది స్మార్ట్ ఫోన్‌కు బానిసై నిద్రకు భంగం కలిగిస్తున్నారు. కానీ సరైన సమయంలో నిద్రపోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే కొంత మందికి పడుకున్నాక అస్సలే నిద్ర పట్టదు. ఏ వైపు తిరిగి పడుకోవాలో కూడా తెలియదు. కాగా, దాని గురించే ఇప్పుడు తెలుసుకుందాం. ఏ వైపు తిరిగి పడుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుంది. అలాగే త్వరగా నిద్రపడుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు వైద్యులు. ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన జీర్ణక్రియ బాగుంటుందంట. ఎడమవైపు నిద్రిస్తున్నప్పుడు మీ కడుపు, ప్యాంక్రియాస్ యొక్క స్థానం మెరుగైన డ్రైనేజీని అనుమతిస్తుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ప్రస్తుతం చాలా మంది మహిళలు సంతానలేమి సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఎడమ వైపు తిరిగి పడుకోవడం చాలా మంచిదంట. అంతే కాకుండే వెన్ను నొప్పితో బాధపడేవారు ఎడమవైపు తిరిగి పడుకోవడం మరీ మంచిదంట. ఇలా ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన గుండె పనితీరు కూడా బాగుంటుంది అంటున్నారు నిపుణులు.మీ ఎడమ వైపున పడుకోవడం వల్ల మీ గుండె పై ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్త ప్రసరణను మెరుగుపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే గుండె మీ శరీరానికి ఎడమవైపు ఉంటుంది, కాబట్టి మీ ఎడమ వైపున నిద్రపోవడం వల్ల రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# పదే పదే పొత్తికడుపులో నొప్పి వస్తుందా!



పొత్తికడుపులో నొప్పి అనేది చాలా సహజం. అయితే ఇది కొన్నిసార్లు కామన్‌గా ఉండొచ్చు, కానీ ఇది అధికమైతే మన జీవితాన్ని అనేక సమస్యల్లోకి నెట్టేసే అవకాశం ఉన్నదంటున్నారు వైద్యులు. పొత్తికడుపు నొప్పి అనేది అనేక రకాల సమస్యల వలన వస్తుందంట. అవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. 1. పొత్తి కడుపు నొప్పి అనేది క్యాన్సర్‌కు సంకేతం అంటున్నారు వైద్యులు. కొన్ని రకాల క్యాన్సర్స్ పొత్తికడుపులో నొప్పిని కలుగజేస్తాయంట. అందువలన ఈ నొప్పి అనేది పదే పదే రావడం, గంటల తరబడి నొప్పిగా ఉన్నట్లు అనిపిస్తే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలంట. 2. అపెండిక్స్ అనేది కామన్ సమస్య. పెద్ద పేగులో ఉండే చిన్న సన్ని గొట్టం ఎర్రబడినప్పుడు ఈ సమస్య వస్తుంది. అయితే ఈ అపెండిక్స్ సమస్య ఉన్నప్పుడు కూడా పొత్తికడుపులో నొప్పి వస్తుందంట. 3. ప్రస్తుతం చాలా మంది యూత్, వృద్ధులను అధికంగా వేధిస్తున్న సమస్య మలబద్ధకం. ఈ సమస్య ఉన్నవారికి కూడా పొత్తి కడుపులో నొప్పి వస్తుందంట. 4. గ్యాస్ , అసిడిటీ సమస్యలకు పొత్తికడుపు నొప్పి కూడా కారణం కావచ్చునంట.గ్యాస్ట్రో ఎసోఫాగియల్ రిఫ్లక్స్ అని పిలిచే యాసిడ్ రిఫ్లక్స్, కడుపు ఆమ్లాలు మీ గొంతును, కడుపుతో కలిపే భాగంలోకి వచ్చినప్పుడు వస్తుంది. దీని కారణంగా ఛాతీ, గొంతులో మంటగా అనిపిస్తుంది. 5. అలాగే కొంత మంది మహిళల్లో గర్భాశయ సమస్యలు, నీటి బుడగలు లాంటివి ఉండటం, పీసీఓడీ లాంటి సమస్యలు ఉన్నవారిలో కూడా పొత్తికడుపులో నొప్పివస్తుందంట.

# ఈ లక్షణాలు వుండే జాగ్రత్త..!



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఇప్పుడు చాలా మంది అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొత్త కొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. లక్షణాలు తెలుసుకొని వ్యాధిని గుర్తించేలోపే అది ప్రాణాల మీదకు వస్తుంది. అందువలన ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతు న్నారు వైద్యులు. మరీ ముఖ్యంగా ఇప్పుడున్న యూత్ ఎక్కువగా బయట ఫుడ్‌కు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో మసాలా ఫుడ్ అతిగా తింటూ గ్యాస్టిక్, ఆసిడీటి, క్యాన్సర్ లాంటి అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే ప్రస్తుతం క్యాన్సర్ అనేది చాపకింద నీరులా ప్రవహిస్తుంది. రోజు రోజుకు వేల సంఖ్యలో క్యాన్సర్ కేసులు పెరుగుతు న్నాయి. మన చుట్టూ రోజు కలిసి మెలసి తిరిగిన వారు కూడా క్యాన్సర్ వ్యాధి బారిన పడి దాని లక్షణాలు గుర్తించి, వ్యాధి అని కన్ఫామ్ చేసుకునేలోపే మరణిస్తున్న సంఘటనలు అనేకం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో ఆరోగ్య నిపుణులు చాలా జాగ్రత్తలు చెబుతున్నారు. ఇలాంటి చిన్న చిన్న లక్షణాలు కనిపించినా అస్సలే నెగ్లెట్ చేయకూడదని హెచ్చరిస్తున్నారు.అవి ఏ లక్షణాలో ఇప్పుడు చూద్దాం. విపరీతమైన కడుపునొప్పి కడుపులోని క్యాన్సర్‌కు కారణం కావచ్చు అంటున్నారు వైద్యులు. అతిసారం, మలబద్ధకం, మలం నల్లగా వెళ్లడం, తరచూ తిన్న తర్వాత వాంతి కావడం, పొత్తికడుపు నొప్పి, వాపు రావడం, ఆకలి లేకపోవడం, అతిగా బరువు తగ్గడం, అలసట, వంటివి క్యాన్సర్‌కు కారణమయ్యే ఛాన్స్ ఉన్నదంట. అందువలన ఇలాంటి లక్షణాలు కనిపిస్తే అస్సలే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

# క్యారెట్ ఎక్కువ తీసుకుంటే నష్టాలివే?



క్యారెట్‌లు ఎక్కువ తిన్నా కూడా ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఎందుకంటే కొన్ని సహజ చక్కెరలు ఉంటాయి. స్వచ్ఛమైన క్యారెట్ రసంలో చక్కెర తక్కువగా ఉంటుంది. కానీ ప్రాసెస్ చేసిన రసాలలో తరచుగా సువాసన కోసం జోడించిన చక్కెరలు ఉంటాయి. దీనివల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు సమస్యలు తలెత్తుతాయి. అలాగే, చిన్న పిల్లలకు క్యారెట్ ఎక్కువగా పెట్టడం సురక్షితం కాదు, అందువల్ల చాలా తక్కువ పరిమాణంలో మాత్రమే పిల్లలకు అందివ్వాలి.అలాగే జ్యూస్ చేసేటప్పుడు ఇందులో అత్యంత పోషకమైన ఫైబర్ మొత్తాన్ని కోల్పోతాము. అందువల్ల, క్యారెట్లను జ్యూస్ చేసుకుని తాగడం, తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఒకేలా ఉండవు. అందుకే క్యారెట్ జ్యూస్ తాగే బదులు క్యారెట్ ను సలాడ్ గా లేదా పచ్చిగానే తీసుకోవడం మంచిది.ప్రతి రోజూ క్యారెట్ తినడం అలవాటు చేసుకున్న వారిలో ఇరిటేషన్, నిద్రలేమి, నెర్వెస్ నెస్ మరియు వాటర్ బ్రాష్ వంటి నెగటివ్ ఎఫెక్ట్స్ ను ఎదుర్కుంటారు. క్యారెట్స్ ఎక్కువగా తినడం వల్ల క్యారెట్ లోని బీటా కెరోటిన్, కెరోటినాయిడ్స్ వల్ల చర్మ రంగులో మార్పు వస్తుంది. ఎల్లో కలర్ నుండి ఆరెంజ్ కలర్ లోకి మారుతుంది. అరచేతులు, ముఖం, చేతులు, పాదాల రంగులో మార్పు కనిపిస్తుంది.జ్యూస్ సెంటర్లలో విక్రయించే వారి వద్ద రుచి ప్రధాన అంశం కాబట్టి, కృత్రిమ రుచులను యాడ్ చేస్తుంటారు. ఇది క్యారెట్ జ్యూస్ ప్రయోజనాన్ని తగ్గిస్తుంది. అంతేకాదు.. అన్‌పాశ్చరైజ్డ్ జ్యూస్‌లలో చిన్నపిల్లలకు, గర్భిణీలకు లేదా రోగనిరోధక శక్తి లేనివారికి హాని కలిగించే బ్యాక్టీరియా ఉండవచ్చు.క్యారెట్ జ్యూస్‌ని ప్రాసెస్ చేయడానికి కొన్ని రసాయనాలు వాడుతుంటారు. అలాంటివి ఆరోగ్యకరమైన జ్యూస్ ప్రయోజనాన్ని దెబ్బతీస్తాయి.

బిజినెస్

## ట్యాక్స్ పేయర్లకు శుభవార్త.. డెడ్‌లైన్ పొడిగింపు




ఆదాయపు పన్ను శాఖ 'వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024' గడువును పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పన్ను చెల్లింపుదారులకు తక్కువ ట్యాక్స్ రేట్లతో వివాదాలను పరిష్కరించుకోవడానికి ఈ అవకాశాన్ని కల్పించింది. డిసెంబర్ 31తో ముగియనున్న 'వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024' గడువును ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ 2025 జనవరి 31కి పొడిగించింది. ఈ గడువును పొడిగించకుండా ఉండి ఉంటే.. దరఖాస్తు చేసుకునేవారు 10 శాతం అదనపు పన్ను చెల్లించాల్సి ఉండేది. కాబట్టి ఇప్పటి వరకు ఈ స్కీమ్ కోసం అప్లై చేసుకొని వారు కూడా నిర్దిష్ట గడువు లోపల అప్లై చేసుకోవచ్చు.వివాద్ సే విశ్వాస్ స్కీమ్ అనేది.. 2024 బడ్జెట్‌లో ప్రకటించారు. పన్ను చెల్లింపుదారులు తక్కువ మొత్తంలో వివాద్ సే పన్నును చెల్లించడం ద్వారా పెండింగ్‌లో ఉన్న వివాదాలను పరిష్కరించుకోవడానికి అనుమతిస్తుంది.2025 జనవరి 31 తరువాత లేదా ఫిబ్రవరి 1నుంచి వివాద్ సే విశ్వాస్ స్కీమ్ కోసం అప్లై చేసుకునే వారు అదనంగా 10 శాతం పన్నును చెల్లించాల్సి ఉంటుందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్స్ సీబీడీటీ పేర్కొంది. దీనికి సంబంధించిన ట్వీట్ కూడా నెట్టింట్లో వైరల్ అవుతోంది.

## ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీల పొరపాట్లకు చెక్





క్నాలజీ పెరుగుతున్న కొద్దీ ఆన్‌లైన్ లావాదేవీలు అధికమవుతున్నాయి. చాలామంది యూపీఐ, ఇమ్మిడియెట్ పేమెంట్ సర్వీస్ ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ వంటి సదుపాయాలు వినియోగిస్తుంటారు. ఆన్‌లైన్‌లో నిర్వహించే నగదు లావాదేవీల్లో ఏదైనా పొరపాటు జరిగి వేరే అకౌంట్‌లోకి డబ్బు జమైతే తిరిగి వాటిని రాబట్టడం పెద్దపని. కాబట్టి పేమెంట్ చేసేముందే అన్ని వివరాలు సరిచూసుకుంటే సమస్య ఉండదు. ఈ నేపథ్యంలో ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీల్లో జరిగే మోసాలు అరికట్టడానికి, పొరబాట్లు జరగకుండా నగదు బదిలీ చేసేందుకు ఏ ఖాతాకైతే నగదు వెళుతుందో ఆ ఖాతాదారుడి పేరును తనిఖీ చేయడానికి వినియోగదార్లకు వీలు కల్పించేలా ఒక సదుపాయాన్ని (లుక్ అప్ ఫెసిలిటీ) అందుబాటులోకి తీసుకురావాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ)ను ఆర్‌బీఐ కోరింది. ఏప్రిల్ 1, 2025 వరకు ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ సర్వీసు అందిస్తున్న అన్ని బ్యాంకులకు ఈ సదుపాయాన్ని అందించాలని ఆర్‌బీఐ సూచించింది.ఫోన్‌పే, జీపే.. వంటి థర్డ్‌పార్టీ యూపీఐ పేమెంట్ యాప్‌లు, ఐఎంపీఎస్ ద్వారా లావాదేవీలు జరుపుతున్న సమయంలో ఎవరికైతే డబ్బు పంపించాలో ఆ ఖాతాదారుడి పేరు వివరాలు ధ్రువీకరించే వెసులుబాటు ఉంటుంది. కానీ ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ ద్వారా చేసే లావాదేవీలకు ఆ సదుపాయం లేదు.

# 2024లో ఐపీవోలదే హవా

## భారీ లాభాలు తెచ్చిన కంపెనీలు ఇవే..

2024వ సంవత్సరంలో ఐపీఓలతో భారత స్టాక్‌మార్కెట్ కళకళలాడింది. ఏకంగా 90కి పైగా కంపెనీలు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఖూా) ద్వారా స్టాక్ మార్కెట్‌లో అడుగు పెట్టాయి. అంతేకాదు ఈ ఐపీఓలలో దాదాపు 65 శాతం ప్రస్తుతం వాటి ఇష్యూ ప్రైస్ కంటే ఎక్కువగా ట్రేడవుతుండటం గమనార్హం. 2024లో వరుస ఐపీఓలు ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందించాయి. ఈ లిస్టులో ఉన్న టాప్ కంపెనీలు ఏవో చూద్దాం. అనేక కంపెనీలు తమ ఇష్యూ ప్రైస్‌లకు మించి పెట్టుబడిదారులకు అత్యుత్తమ రాబడిని అందించాయి. టాప్ గెయినర్లుగా నిలిచింది ఇవే.. అన్ని ఐపీఓలు పాజిటివ్ ట్రెండ్‌ని కొనసాగించలేకపోయాయి. కొన్ని కంపెనీలు తమ షేర్ల ఇష్యూ ధరల కంటే దిగువకు పడిపోయాయి. పెట్టుబడిదారులను నిరాశపరిచాయి. పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ ఇష్యూ ధర రూ.295కాగా ఇది 47% తగ్గింది. అలానే క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇష్యూ ధర రూ.468 కాగా 40% పడిపోయింది. వొడాఫోన్ ఐడియా కంపెనీ ఎఫ్‌పీఓ ప్రైస్ నుంచి 32% తగ్గింది. లిస్టింగ్ రోజున షేర్ ధర వెంటనే పెరగడాన్ని లిస్టింగ్ గెయిన్స్‌గా పేర్కొంటారు. ఈ ఏడాది చాలా కంపెనీలు అత్యుత్తమ లిస్టింగ్ గెయిన్స్ ఇచ్చాయి. అందులో వైభోర్ స్టీల్ ట్యూబ్స్ కంపెనీ లిస్టింగ్ రోజున 196% లాభం అందించింది. అలానే బీఎల్ఎస్ ఈ-సర్వీసెస్ లిమిటెడ్ కూడా అరంగేట్రంలో అదరగొట్టింది, ఇన్వెస్టర్లకు 171% లాభం ఇచ్చింది. మమతా మెషినరీ డిసెంబర్‌లో లిస్టింగ్ రోజున 159% గెయిన్స్ జనరేట్ చేసింది. 2024 డిసెంబర్‌ని దాదాపు 17 సంవత్సరాల్లో అత్యధిక ఐపీఓలు వచ్చిన నెలగా పేర్కొనవచ్చు.




15 కంటే ఎక్కువ ఐపీఓలు ఏకంగా రూ.24,950 కోట్లు సేకరించాయి. 2007 ఫిబ్రవరిలో చివరిసారిగా ఈ స్థాయిలో 18 ఐపీఓలు వచ్చాయి. డిసెంబరులో వచ్చి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కంపెనీల్లో మమత మెషినరీ, ఒన్ మొబిక్విక్ సిస్టమ్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్, విశాల్ మెగా మార్ట్ ఉన్నాయి. డిసెంబర్‌లోనే సురక్ష డయాగ్నోస్టిక్ నెగెటివ్‌గా లిస్ట్ అయింది. దాని ఇష్యూ ధర రూ.441 నుంచి 13% క్షీణతను చూసింది. %ఖుత్‌శీఎఫ్ష్ర% గ్రూప్ నివేదిక ప్రకారం, మన దేశంలో 2024లో యూఎస్ కంటే రెండు రెట్లు ఎక్కువ %ఖూా%లు వచ్చాయి. అలానే యూరప్ కంటే 2.5 రెట్లు ఎక్కువ ఐపీఓలు లిస్ట్ అయ్యాయి. దాదాపు 76 కంపెనీలు ఈ సంవత్సరంలో మొదటి 11 నెలల్లో రూ.1.3 ట్రిలియన్‌లను సమీకరించాయి.

## 2025లో రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి 5 క్రేజీ మోటర్ సైకిళ్లు!

రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రతి సంవత్సరం తన కొత్త మోడళ్లను మార్కెట్లోకి విడుదల చేస్తుంది. 2024లో షాట్ గన్ 650, గెరిల్లా 450, క్లాసిక్ గోవా 350, ఇంటర్‌సెప్టర్ బేర్ 650లను కూడా విడుదల చేశారు. ఇది కాకుండా వినియోగదారులు క్లాసిక్ 350 అప్‌డేట్ వెర్షన్‌ను కూడా చూశారు. 2025 సంవత్సరంలో కూడా కొత్త మోడళ్లను విడుదల చేయడానికి కంపెనీ సిద్ధమవుతోంది. కొత్త ఏ బైకులను తీసుకురానుందో చూద్దాం.. రాయల్ ఎన్ ఫీల్డ్ ఇటీవల స్క్రామ్ 440ను ప్రదర్శించింది. స్క్రామ్ 440 టూ వీలర్ 443సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది గరిష్టంగా 25.4 బిహెచ్‌పీ పవర్, 34 ఎన్‌ఎమ్ గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. స్క్రామ్ 440.. 2025 సంవత్సరంలో లాంచ్ కావచ్చని పలు మీడియా నివేదికలు పేర్కొన్నాయి.రాయల్ ఎన్‌ఫీల్డ్ మోస్ట్ అవైటెడ్ క్లాసిక్ 650ను లాంచ్ చేయడానికి సిద్ధంగా ఉంది. 2025 జనవరిలో కంపెనీ దీన్ని లాంచ్ చేసే అవకాశం ఉంది. ఈ బైక్ 648సీసీ ప్యారలల్-ట్విన్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది గరిష్టంగా 46.3 బీహెచ్పీ శక్తిని, 52.3 ఎన్‌ఎమ్ గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.రాయల్ ఎన్‌ఫీల్డ్ హిమాలయన్ 450 ర్యాలీ వెర్షన్ ప్రస్తుత మోడల్ కంటే మంచి డిజైన్‌తో తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కొత్త ఎగ్జాస్ట్ ఎండ్-క్యాన్, అప్‌డేట్ చేసిన బాడీవర్క్‌తో రానుంది. న్యూస్ వెబ్సైట్ గాడివాడి నివేదిక ప్రకారం, ఈ మోటార్ సైకిల్ పూర్తిగా అడ్జస్టబుల్ ఫ్రంట్, రియర్ సస్పెన్షన్ వంటి ఫంక్షనల్ అప్‌గ్రేడ్‌లను పొందే అవకాశం ఉంది.క్లాసిక్ 650 మాదిరిగానే రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా బుల్లెట్ 650 ట్విన్ మోటార్ సైకిల్‌ను పరీక్షిస్తోంది. బుల్లెట్ 650 డిజైన్ కూడా బుల్లెట్ 350ను పోలి ఉంటుంది. క్లాసిక్ 650 మాదిరిగానే ఇది కూడా అదే కాంపోనెంట్స్, పవర్ట్రెయిన్ కలిగి ఉండే అవకాశం ఉంది.ఇంటర్‌సెప్టర్ 750 టెస్ట్ మ్యూల్ మాదిరిగానే కాంటినెంటల్ జీటీ 750 టెస్ట్ మ్యూల్ కూడా ముందు భాగంలో డ్యూయల్ డిస్క్ బ్రేక్ సెటప్‌తో కనిపిస్తుంది. అల్లాయ్ వీల్స్, ట్యూబ్ లెస్ టైర్లలో చూడవచ్చు. 2025లో కంపెనీ ఈ బైక్‌ను లాంచ్ చేయనుంది.




## టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ

# రిటైర్మెంట్?



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గత కొద్దికాలంగా పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలోనూ తన చెత్త ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ సిరీస్ తర్వాత కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రోహిత్ వరుస వైఫల్యాల నేపథ్యంలో పలువురు మాజీలతో పాటు అభిమానులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. రోహిత్ టెస్టుల్లో కొనసాగడం అవసరమా? అంటూ ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐతో పాటు సెలెక్టర్లు సైతం ఈ విషయంలో గురించి మాట్లాడినట్లుగా తెలుస్తున్నది. రోహిత్ తన మనసును మార్చుకునే అవకాశాలు చాలా తక్కువగానే ఉన్నాయని తెలుస్తున్నది. రోహిత్ ఎప్పుడు తిన నిర్ణయాన్ని ప్రకటిస్తాడన్న విషయంపై స్పష్టమైన సమాచారం లేదు. కానీ, జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా మొదలయ్యే ఐదో టెస్ట్ అనంతరం రిటైర్మెంట్‌పై ప్రకటన చేసే అవకాశాలు ఉన్నట్లుగా సమాచారం.



### ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కి అర్హత సాధించకపోతే..

టీమిండియా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించగలిగితే.. రోహిత్ అప్పటి వరకు కొనసాగేలా సెలెక్టర్లు ఒత్తిడి తీసుకువచ్చేందుకు అవకాశాలున్నాయి. నాలుగో టెస్ట్ ఓటమి తర్వాత టీమిండియా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు కాస్త దూరమైంది. ప్రస్తుతం, ఫైనల్ ఆశలు కాస్త ఉన్నా.. అది ఇతర జట్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో పరాజయం అనంతరం రోహిత్ విలేకరుల సమావేశంలో పాల్గొన్నాడు. గతంలో ఏం జరిగిందో ఆలోచించాల్సిన అవసరం లేదని.. సహజంగానే కొన్ని ఫలితాలు తమకు అనుకూలంగా లేదన్నాడు. బాక్సింద్ డే టెస్ట్‌లో ఓటమి తనకు మానసిక వేదనను మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అనుకున్నది చేయలేని సమయంలో.. మానసిక సంఘర్షణ ఉంటుందని రోహిత్ పేర్కొన్నాడు. బాక్సింగ్ డే టెస్టు నిరాశపరిచిందన్న రోహిత్.. మ్యాచ్‌లు గెలిచేందుకు మార్గాలు ఉంటాయని.. వాటిని అన్వేషించలేకపోయామని చెప్పుకొచ్చాడు. చివర వరకు పోరాడాలని నిర్ణయించినా.. దురదృష్టవశాత్తు అలా చేయలేకపోయామని చెప్పాడు.

### మూడు టెస్టుల్లో 31 పరుగులు

ఆస్ట్రేలియాతో జరిగిన మూడు టెస్టుల్లో రోహిత్ 31 పరుగులు చేశాడు. బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన మ్యాచుకు రోహిత్ దూరమయ్యాడు. రోహిత్ గైర్హాజరీలో మిస్టరీ బౌలర్ కెప్టెన్‌గా కొనసాగాడు. తొలి టెస్ట్‌లో 295 పరుగుల తేడాతో తొలి టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించింది. అడిలైడ్‌లో జరిగిన టెస్టుతో మళ్లీ టీమిండియాతో రోహిత్ చేశాడు. డే-నైట్ టెస్ట్‌లో టీమిండియా ఓటమిపాలైంది. ఆ తర్వాత గబ్బా, మెల్‌బోర్న్‌లో టెస్టుల్లోనూ పరాజయం తప్పలేదు. రోహిత్ ఐదు ఇన్నింగ్స్‌లో 6.20 సగటుతో 31 పరుగులు చేశాడు. వరుసగా ఐదు ఇన్నింగ్స్‌లో కలిపి 3, 6, 10, 3, 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆస్ట్రేలియా గడ్డపై ఏ విదేశీ కెప్టెన్‌కైనా అత్యల్ప సగటు ఇదే. ఓ వైపు జట్టు ఓటమి.. మరో వైపు రోహిత్ ప్రదర్శనపై విమర్శలు వెల్లువెత్తుతుండడంతో రోహిత్ రిటైర్మెంట్‌కు సిద్ధమయ్యాడని తెలుస్తున్నది. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు అర్హత సాధించకపోతే సిడ్నీ టెస్ట్ తర్వాత రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలున్నట్లుగా పలు నివేదికలు పేర్కొన్నాయి.

స్పోర్ట్స్

## యువ ఆల్‌రౌండర్ నితీశ్‌రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తిన సునీల్ గవాస్కర్!



టీమిండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డిని మాజీ కెప్టెన్ సునీల్ గవార్కర్ ప్రశంసలతో ముంచెత్తారు. భారత క్రికెట్ షైనింగ్ స్టార్‌గా పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా కష్టాల్లో ఉన్న సమయంలో నితీశ్ అద్భుత సెంచరీ సాధించాడు. నితీశ్‌కు టెస్టు కెరీర్‌లో ఇదే తొలి సెంచరీ. మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 114 పరుగులు చేశాడు. అయితే, ఈ ఇన్నింగ్స్‌తో జట్టును గెలువలేకపోయింది. హార్దిక్‌తో నితీశ్‌ను గవాస్కర్ పోల్చారు. తొలినాళ్లలో హార్దిక్ కంటే నితీశ్ చాలా బెటర్ అని చెప్పారు. స్పోర్ట్స్ వెబ్‌సైట్ కాలమ్ రాశారు. యువ స్టార్‌లలో ఒకరైన నితీశ్‌కుమార్ రెడ్డిని మెల్‌బోర్న్ టెస్ట్ తెరపైకి తెచ్చింది. హైదరాబాద్ ఫ్రాంచైజీకి ఆడుతున్న సమయంలోనూ భారత క్రికెట్ జట్టు అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్‌తో పాటు ఫస్ట్ క్లాస్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. కానీ, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి నితీశ్‌కు టెస్ట్ క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. నితీశ్ పెర్త్, అడిలైడ్ టెస్టుల్లో 40 కంటే ఎక్కువగా పరుగులు చేశాడు. కానీ, తొలిసారిగా మెల్‌బోర్న్ టెస్టులో 50 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఆ తర్వాత దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమయ్యాడు. ఆస్ట్రేలియాలో టెస్టుల్లో సెంచరీ చేసిన మూడో అతి పిన్న వయస్కుడిగా నితీశ్ నిలిచాడు. సచిన్ టెండూల్కర్, రిషబ్ పంత్ మాత్రమే ఈ ఘనత సాధించారు. మెల్‌బోర్న్ టెస్ట్ నితీశ్‌రెడ్డికి ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే సెంచరీ సాధించిన సమయంలో నితీశ్‌రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి సైతం అక్కడే ఉన్నారు. సెంచరీ తర్వాత ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా గవాస్కర్ స్పందిస్తూ.. పెర్త్‌లో అరంగేట్రం మ్యాచ్‌లో నితీశ్ పరిస్థితిని అర్థం చేసుకొని ఆడే క్రికెటర్ అని చెప్పేందుకు ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రతి టెస్ట్ మ్యాచ్‌లో రోజురోజుకు రాణించాడని.. మెల్‌బోర్న్‌లో భారత జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో సెంచరీ సాధించి జట్టులో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడంలో సక్సెస్ అయ్యాడని చెప్పారు. హార్దిక్ టెస్ట్ క్రికెట్‌కు దూరమైన నాటి నుంచి మీడియం పేస్‌లో బౌలింగ్, బ్యాటింగ్ చేయగల ఆల్ రౌండర్ కోసం భారత్ వెతుకుతోందని.. నితీశ్ బౌలింగ్ ప్రస్తుతం పురోగమిస్తుందని పేర్కొన్నారు. కెరీర్ మొదట్లో హార్దిక్ కంటే నితీశ్ మెరుగ్గా కనిపించాడని చెప్పారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో నితీశ్ ఇప్పటి వరకు 294 పరుగులు చేయడంతో పాటు మూడు వికెట్లు పడగొట్టాడు.



# తనవల్లే ఆ అవకాశం వచ్చింది

## సమంతకు థ్యాంక్స్ చెప్పిన కీర్తి సురేశ్

'మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది. 'బేబీ జాన్' చిత్రం 'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డానని%ొ% అయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి సురేశ్ కృతజతలు తెలిపింది.

# డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్

## న్యూ ఇయర్ వేళ ప్రభాస్ మెసేజ్!



న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరపున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

# 18 ఏళ్లకే పెళ్లి, పిల్లలు.. రెండుసార్లు విడాకులు

## హీరోయిన్లను మించిపోయిన బ్యూటీ..



సినీ పరిశ్రమలో నటిగా గుర్తింపు తెచ్చుకుంది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. కానీ వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంది. 18 ఏళ్లకే ప్రేమించి పెళ్లి చేసుకుంది. 20 ఏళ్లకే తల్లైంది. ఆ తర్వాత విడాకులు తీసుకుని మరో వ్యక్తిని పెళ్లి చేసుకుంది. కానీ ఆ బంధం సైతం ఎక్కువ కాలం నిలవలేదు. రెండుసార్లు డివోర్స్ తీసుకుని ఒంటరిగా గడుపుతున్న ఈ భామ.. ఇప్పుడు దేశంలోనే అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న టీవీ నటిగా మారింది. ఆమె ఎవరో తెలుసా.. ? తనే బుల్లితెర నటి శ్వేతా తివారీ. ఆమె




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com